పేజీ 1925 రిజిస్టరు నెం. H 15

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి.ఎం.ఏ

సంపుటి: 13 సంచిక: 283 :: హైదరాబాద్ 15-11-1961 మంగళవారం :: 4 పేజీలు: 7 నయాపైసలు

అద్దెలు భరించలేక కారులో నివాసం

లండన్, నవంబర్ 14

అద్దెలభారం భరించజాలక తన కారులోనే ఎనిమిది వారాలపాటు మొత్తం సంసారాన్ని నిర్వహించిన ఒక లండన్ పౌరుని చివరకు అరెస్టుచేశారు!

ఆతడు కారులోకూర్చొని త్రాగాడని ఆరోపించబడింది. ఆతనిపేరు జాన్‌దహార్టీ (45) కాను కారులో త్రాగలేదని ఆతడే తన ఇల్లుఅనీ ఆతడు వాదించాడు. తుదకు ఆతడు 20 పౌన్లు జరిమానాను చెల్లించక 2 నెలలు జైదుళిక్షకు గురయ్యాడు.

[నేషన్]

దేశంలో మరో 21 రేడియో స్టేషన్లు

రాజకోట, నవంబర్ 14

త్వరలోనే దేశంలో 21 కొత్త రేడియో స్టేషన్లు నెలకొల్పడానికి కేంద్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తున్నది. వచ్చేయేడాది యీవిషయంలో ఏర్పాట్లన్నీ పూర్తవుతాయి.

కొత్తగా రేడియోస్టేషన్లు ఏర్పాటుచేయబడే నగరాలు ఇవి:

కొల్హాపూర్, వర్ధా, గుల్బర్గా, సంబల్‌పూర్, గ్వాలియర్, రాయిపూర్, విశాఖపట్నం, కాశీ, ఉదయపూర్‌లు, పంజాబ్, బిహార్, పశ్చిమబెంగాల్‌లలో ఇంకా కొత్తస్టేషన్లకు నగరాలు నిర్ణయించబడలేదు. (నేషన్)

సరిహద్దు వివాదంలో చైనా ప్రవర్తన ఆక్షేపణీయం

నదీజలాల వివాదం పట్ల ప్రజోద్యమం

ప్రారంభించబడితేనే ఆంధ్రప్రదేశ్ ప్రయోజనాలు పరిరక్షించబడుతాయని కిసాన్‌సభ తీర్మానం

హైదరాబాదు, నవం 14

ఆంధ్రప్రదేశ్ కిసాన్ సభ కృష్ణా-గోదావరి నదీజాలాల పంపిణీ విషయమై వివాదముగల యా ఆరాష్ట్ర యూనిట్ల సమావేశాన్ని ఏర్పాటు చేయవలసిందిగా అఖిలభారత కిసాన్ సభను కోరింది. ఏకగ్రీవముగా కుదిరిన ఒప్పందాల్ని పమ్ము చేయడమువలన భారతదేశ ఐక్యతకు భంగము కలుగుతుందంటూ సభ యీ వివాదమువట్ల విచారాన్ని వ్యక్తము చేసింది. ఈవిషయమై కేంద్ర ప్రభుత్వ వైఖరి దురదృష్టకరమైనదని పేర్కొన బడింది.

నవంబర్ 11న సమాప్తమైన సభ రెండు రోజుల సమావేశంలో ఒక తీర్మానాన్ని ఆమోదిస్తూ ప్రస్తుతవివాదాలు అంతర-రాష్ట్రీయ సంబంధాలకు విఘాతాన్ని కల్గిస్తాయన్నారు.

మహారాష్ట్ర మైసూరు ప్రభుత్వాల ఆక్రమణవైఖరికి నిరసనగా ఆంధ్రప్రదేశ్ రైతాంగం తమ అభిప్రాయాన్ని సమీకరించాలని సభ విజ్ఞప్తి చేస్తూ, అప్పుడే ఆంధ్రప్రదేశ్ ప్రయోజనాలు పరిరక్షించ బడగలవని పేర్కొన్నది.

సభ మరోతీర్మానంలో రాష్ట్రంలోని కాటకప్రాంతంలోని రైతులకు భూమిశిస్తు రిమిషన్ యివ్వాలని రాష్ట్రప్రభుత్వాన్ని కోరింది. పారిశ్రామికీకరణం విషయంలో ఆంధ్రప్రదేశుకు జరిగిన అన్యాయాన్ని తొలగించి తృతీయ ప్రణాళికలో అయినా న్యాయాన్ని చేయాలని కేంద్రాన్ని కోరుతూ మరోతీర్మానం చేసింది. భూముల్ని సేద్యంచేస్తున్న భూములు లేని రైతులకు ప్రభుత్వ బంజరు భూముల్ని కేటాయించాలని వారిపై జారిచేయబడిన బేదఖలీ ఉత్తర్వుల్ని ఉపసంహరించుకోవాలని రాష్ట్రప్రభుత్వాన్ని కోరుతూ వేరొక తీర్మానం ఆమోదించబడింది. ...—

అభివృద్ధి పథకాల అమలుకై ఋణాలు

మున్సిపాల్టీలు, పంచాయతీలకివ్వాలని నిర్ణయం

హైదరాబాద్, నవంబర్ 14

లాభదాయకం కాగల అభివృద్ధి పథకాల అమలుకు మునిసిపాలిటీలు, పంచాయతీలకు ఋణాలిచ్చేందుకై ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో రు. 41 లక్షల 86 వేలు కేటాయించబడినవి.

పట్టణాభివృద్ధి పథకాలఅమలుకై మునిసిపాలిటీలకు కూడాఋణాలివ్వబడుతున్నవని అధికార ప్రతినిధి అన్నారు.

1959-60 సంవత్సరములో 31 మార్కెట్లు, 5 బావులు, చెరువులు, 11 బస్ స్టాండులు, 5 టౌన్ ప్లానింగ్ పథకాలు, 2 పాయిఖానాలు, 5 కసాయి శాలలు, 18రోడ్లు, ఒకపార్కు ఆటస్థలం నిర్మించడానికై రు. 28 లక్షల 76 వేలు ఖర్చయింది.

ప్రస్తుత సంవత్సరంలో పంచాయతీలు, మునిసిపాలిటీలు మార్కెట్లు, కార్యాలయ భవనాల అభివృద్ధికి రు. 8.81 లక్షలు యీసంవత్సరము కేటాయించబడినవి.

పారిశ్రామిక వివాదం

హైదరాబాద్, నవంబర్ 14

ఏ.పి.జి. 2092 వ నంబరు బస్సు యజమానులకూ డి. వెంకటేశ్వర్లుఅనే ఉద్యోగికి మధ్య అతన్ని పనినుంచి తొలగించిన విషయములో ఏర్పడిన పారిశ్రామిక వివాదం పరిష్కారము నిమిత్తమై గుంటూరులోని కార్మిక వివాదాల న్యాయస్థానానికి నివేదింపబడింది. ఈవ్యవహారంలో గుంటూరు జిల్లా మోటారు పనివారల సంఘం శ్రీ డి. వెంకటేశ్వర్లుకు ప్రాతినిధ్యం వహిస్తున్నది

గ్రంథాలయ సంఘాల సక్రమ నిర్వహణ

డా॥ రంగనాథన్ సూచనలు

హైదరాబాద్, నవం 14

గ్రంథాలయాల నిర్వహణలో నిపుణుడైన విద్యావేత్త డా॥ ఎస్. ఆర్. రంగనాథన్ గతరాత్రి ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సమితి కేంద్ర కార్యాలయంలో గ్రంథాలయ సంఘాలు పనిచేసే విధంపై గోష్ఠిని ప్రారంభిస్తూ జాతీయ, రాష్ట్రీయ, జిల్లా స్థానిక స్థాయిలలో గ్రంథాలయ సంఘాల పనిని వర్గీకరించాలన్నారు. అలా చేయడంవలన వివిధస్థాయిలలో ఒక సంస్థవనిలో సంఘర్షణ రాకుండా నివారించ బడుతుందన్నారు.

రాష్ట్ర గ్రంథాలయ సంఘాధ్యక్షుడు శ్రీ కోదాటి నారాయణరావు అధ్యక్షత వహించారు.

స్థానిక స్థాయిలో గ్రంథాలయ సంఘాలు పాఠకులకు సౌకర్యాన్ని కల్గించడానికి తగు చర్యల్ని గైకొనాలన్నారు. గ్రంథాలయోద్యమ వ్యాప్తికి వారోత్సవాలు, ప్రచారం జరిపేపని జాతీయ సంఘానికి విడువబడాలన్నారు.

కమ్యూనిస్టు సర్‌పంచ్ రాజీనామా

(మా. వి.)

ఇల్లెందు, నవంబరు 14

ఇల్లెందుతాలూకా జాస్తిపల్లి గ్రామసర్‌పంచ్ శ్రీ మల్లంపాటి రామయ్య కమ్యూనిస్టుపార్టీతో తనకు గల సంబంధాలను తెంచుకొన్నారు. శ్రీరామయ్య పంచాయతీఎన్నికలలో పి.డి.యఫ్. గుర్తుపైన ఎన్నికయ్యారు.

కమ్యూనిస్టు పార్టీవారి చర్యలను నిరసించుతూ రాజీనామాను ప్రకటించారు. వీరు కాంగ్రెస్ సభ్యత్వము పొందినారు.

రేడియో గోష్ఠుల వార్షికోత్సవం

ఆకాశవాణి హైదరాబాదు, విజయవాడ కేంద్రాలనుంచి ప్రత్యేక కార్యక్రమం

హైదరాబాద్, నవం 14

ఆంధ్రప్రదేశ్‌లో రేడియో గ్రామగోష్ఠుల పథక వార్షికోత్సవం సందర్భంలో ఆకాశవాణి హైదరాబాదు, విజయవాడ కేంద్రాలు నవంబరు 17వ తేదీ సాయంత్రం 6-15 గంటలకు ప్రత్యేక కార్యక్రమాలను ప్రసారం చేస్తాయి. రాష్ట్ర ప్లానింగుమంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి నవంబరు 16వ తేదీ సాయంత్రం 6-15 గంటలకు నల్గొండజిల్లాలోని నారాయణపురం బ్లాకులోని సర్వేలు గ్రామంలో రేడియో గ్రామగోష్ఠి అధ్యక్షత వహిస్తారు. ఆ గోష్ఠి కలాపాలను రికార్డు చేయడమేకాక నవంబరు 17న ఆగోష్ఠుల కార్యకర్తలగోష్ఠి ప్రసారం చేస్తారు.

కృష్ణా-గోదావరి జలాల వివాదం

కేంద్ర నిర్మాణాత్మకమైన మార్గదర్శిత్వాన్ని వహించాలని మహారాష్ట్రమంత్రి ప్రకటన

నాగపూర్, నవం 14

కృష్ణాగోదావరి జలాల పంపకం వివాదంలో భారత ప్రభుత్వం నిర్మాణాత్మకమయిన మార్గదర్శిత్వాన్ని ఇవ్వాలని మహారాష్ట్ర ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి మంత్రి శంకర్ రావు చ్యవన్ కోరారు.

మహారాష్ట్ర శాసనసభలో ఒకప్రకటన చేస్తూ ఒక్క మహారాష్ట్ర ప్రాంతం అవసరాలు మాత్రమేకాక ఈ నదీలోయ ప్రాంతాలలో మిగతా రాష్ట్రాల అవసరాల గూడా దృష్టిలో ఉంచుకొనే జాతీయ దృక్పథంతో తమ ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని తెలిపారు. పూర్వ ఒప్పందాన్ని పునఃపరిశీలించి అన్ని ప్రాంతాల న్యాయమయిన ప్రయోజనాలు పూర్తి చేయవలెనని కోరారు.

త్వరలో వస్త్రాల ధరల తగ్గుదల

కేంద్ర పరిశ్రమల మంత్రి శాస్త్రి సూచన

న్యూఢిల్లీ, నవం 14

నవంబరు మాసాంతములో కొత్తపత్తి పంట రావడముతో వస్త్రాల ధరలు తగ్గగలవని వాణిజ్య పరిశ్రమలమంత్రి శ్రీ లాల్ బహద్దుర్ శాస్త్రి నేడు లోకసభలో ఒక ప్రశ్నకు జవాబిస్తూ చెప్పారు.

ధరలు తగ్గకపోతే తగు చర్యలు గైకొంటామని ఆయనన్నారు. మిల్లు యజమానులచే ధరల్ని తగ్గింపజేయడానికి అవసరమైతే కంట్రోళ్ళు, రేషనింగ్ విధిస్తామని ఆయనన్నారు.

ఇద్దరు మాజీ రైల్వే ఉద్యోగులకుకఠినశిక్షలు

హైదరాబాదులోని ప్రత్యేక పోలీసుశాఖ కృషి

హైదరాబాదు, నవం 14

ఆగ్నేయ రైల్వేకు చెందిన సింహాచలం (ఉత్తరం)లోని లోగడ మొదటి గ్రేడు అసిస్టెంటు సర్జను డాక్టర్ పి. పి. జాన్, గోపాలపట్నం స్టేషనుకు చెందిన లాంప్‌మన్ శ్రీ బి. సీతారామయ్యకు సుస్తీగా వున్నట్లు ఆతరువాత సుస్తీతగ్గి డ్యూటీలో చేరడానికి యోగ్యుడుగా వున్నట్లూ సర్టిఫికేట్లు యివ్వడానికి 2 రూపాయలు లంచంపుచ్చుకున్న నేరానికి ఒక సంవత్సరం కఠినశిక్ష, 50 రూపాయలు జరిమానా, జరిమానా చెల్లించకపోతే మరో 15 రోజులు కఠినశిక్ష విధించబడ్డాయి.

కేంద్ర రైల్వేలో లోగడఅసిస్టెంటు గార్డైను సూపరింటెండెంటుగా వున్న శ్రీ జి. టి. రామస్వామి 1957 సెప్టెంబరు నెలలో రామచందర్ పెంటయ్య అనే కూలీపని చేసినట్లుగా జీతాల బిల్లులో చూపించి, ఆగియుముల్లయ్యచేత వేలుముద్ర వేయించి రు. 85.87లను అపహరించి నందుకు శ్రీ రామస్వామికి ఒక సంవత్సరము కఠినశిక్ష, 50 రూపాయలు జరిమానా, జరిమానా చెల్లించకపోతే మరో 15 రోజులు కఠినశిక్ష విధించబడ్డాయి.

శ్రీ కాకుళంనబ్ డివిజనల్ లో పోస్టల్ ఇన్స్పెక్టరుగా వున్న శ్రీ సి. మార్తాండం 1958 ఆగస్టు 8వ తేదీన విశాఖపట్టణంలో "భక్తతుకారాం" వాటభాన్నీ, ఆదేనెల 4వ తేదీన విజయనగరంలో ఒక నృత్యప్రదర్శనాన్ని ప్రభుత్వము యొక్క పూర్వానుమతిగాని, అందుకు సంబంధించిన అధికారి ఆమోదంగాని పొందకుండానే ఏర్పాటుచేసే నిమిత్తం ధనం వసూలు చేసినందుకు ఆయన్ను సర్వీసునుంచి బర్తరఫ్ చేశారు. ప్రత్యేక పోలీసు శాఖ శాలూకు హైదరాబాదుశాఖపై నేరాలను దర్యాప్తు చేసింది.

హరిజన బాలునికి జాతీయ పతకం

రాష్ట్ర విద్యామంత్రి బహూకరణ

హైదరాబాదు, నవం 14

కరీంనగర్‌కు చెందిన పదిసంవత్సరాల హరిజన బాలకుడు చిగురు వెంకటన్న గత జనవరిలో బావిలోపడిన ఆరుసంవత్సరాల బాలికను రక్షించినందుకు భారత శిశుసంక్షేమ సమితి న్యూఢిల్లీవారు జాతీయ పతకాన్ని బహూకరించారు. రాష్ట్ర విద్యామంత్రి నేడు ఈ బాలునికి ఆ పతకాన్ని ఇక్కడ బహూకరించారు.

కురుపంలో మిడుతల దండు

హైదరాబాద్, నవం 14

విశాఖపట్టణం జిల్లాలోని కురుపంలో మిడుతల దండు ప్రవేశించినట్లు తెలుస్తున్నది.

ఉస్మానియా ఎల్. ఎల్. బి. పరీక్షా ఫలితాలు

హైదరాబాద్, నవం 14

గత సెప్టెంబర్‌లో జరిగిన ఉస్మానియా విశ్వవిద్యాలయ ఎల్.ఎల్.బి. (ప్రీవియస్, ఫైనల్) పరీక్షలో యీ క్రింది నంబర్లు గలవారు కృతార్థులైనారు:

ఎల్.ఎల్.బి. (ప్రీవియస్) కొత్త

ప్రథమ శ్రేణి: 145 (ఎం. ప్రభాకరరావు).

ద్వితీయ శ్రేణి: 4 10 12 19 20 29 31 34 36 43 46 48 49 54 55 57 62 67 73 77 78 83 91 93 95 101 109 112 113 115 117 118 129 130 132 136 137 142 143 146 147 148 152 156 157 158 159 162 168 169 176 179 180 187 192 193 199 204 206 210 213 215 216 220 222 230 231 240 245 253 258 274 275 284 294 304 316 321 322 325 329 334 336 348 351 352 353 360 364 365 366 369 370 375 379 380 383 390 391 392 393 395 400 403 404 409 410 411 412 413 414 416 418 420 422 425 428 429 430 439 445 447 451 456 457 460 466 468 474 476 477 478 480 481 483 484 487 488 489 503 507 509 510 511 512 514 518 519 521 523 524 525 526 531 533 536 537 540 541 545 551 553 554 555 557 558 560 563 564 565 569 571 573 574 575 577 578 580 585 586 590 592 593 594 596 602 604 609 610 614 621 640 641 643 655 660 675 676 677 690 692 703 705 711 712 717 718 719 మరియు 724.

ఎల్.ఎల్.బి. (ప్రీవియస్) పాత. క్రింది నంబర్లు గలవారు కృతార్థులైనారు:

720 721 మరియు 722.

ఎల్.ఎల్.బి. (ఫైనల్) కొత్త

ద్వితీయ శ్రేణి: 726 731 732 733 735 740 742 745 746 747 749 751 752 753 755 756 757 758 759 761 763 765 766 767 768 769 771 772 774 775 776 777 778 779 780 783 784 786 787 788 789 790 791 792 793 794 796 798 799 800 801 802 803 804 806 808 809 810 815 818 819 820 821 822 823 824 825 826 830 831 832 833 842 843 844 845 848 851 853 855 859 860 861 866 868 875 877 891 893 894 895 896 898 899 900 901 902 903 904 905 906 907 908 910 911 913 914 916 917 918 920 922 923 924 925 926 927 928 929 931 932 933 934 936 937 938 939 940 942 945 953 955 960 962 963 967 969 972 974 984 988 989, 990 996 997 998 1001 1007 1018 1019 1020 1024 1028 1032 1033 1034 1039 1040 1041 1043 1045 1046 1051 మరియు 1057.

ఎల్.ఎల్.బి. (ఫైనల్) పాత

ద్వితీయ శ్రేణి: 1068 1069 1072 1074 1077 మరియు 1080

52 మార్లు భారత ఆకాశ పరిధి ఉల్లంఘన

ప్రధాని నెహ్రూచే శ్వేతపత్రం సమర్పణ

లోకసభ శీతాకాల సమావేశ ప్రారంభం

కొత్తఢిల్లీ, నవంబర్ 14

భారత భూభాగం మరియు ఆకాశ పరిధిని చైనా ఉల్లంఘించడంపై హెచ్చరిస్తూ, భారతదేశసరిహద్దుల రక్షణకు తగు జాగ్రత్త వహించ తాము కృతనిశ్చయులమై ఉన్నటులు భారత ప్రభుత్వం స్పష్టంచేసింది.

ఎట్టి ఉల్లంఘనలనైనా ఎదుర్కొనుటకు సముచిత చర్యలు తీసుకోబడగలవని చైనా జరిపే ప్రచారాన్ని అవసరమైనదిగా భారత ప్రభుత్వం చైనాను కోరినది.

భారత ఆకాశ పరిధిని తమ విమానాలు ఉల్లంఘించలేదని చైనా ఇచ్చిన సమాధానాన్నిగూడా భారత ప్రభుత్వము నిరాకరించినది. అధికార స్థాయిలో సరిహద్దు వివాదముపై సంప్రదింపులు జరుగుతున్న సమయములో సరిహద్దు సంఘటనలకు దోహదకారి అగు చర్యలు ప్రోత్సహించరాదని ఉభయ దేశాల ప్రధానులు తీసుకున్న నిర్ణయానికి ఈ సంఘటనలు వ్యతిరేకమని భారతప్రభుత్వంస్పష్టము చేసినది.

అక్టోబర్ 24వ తేదీన చైనా ప్రభుత్వానికి పంపిన ఆక్షేపణ లేఖలో ఇట్టి సంఘటనలు 52 జరిగినవని ఇవి చైనా నుండి వచ్చిన విమానాలు తప్ప ఇతర ప్రాంతాలనుండి వచ్చినవని నమ్మడం కష్టతరమని భారతప్రభుత్వం సూచించినది.

చైనా భారతప్రభుత్వాల మధ్య నడచిన ఉత్తర ప్రత్యుత్తరాలతో కూడుకొన్న శ్వేతపత్రాన్ని ప్రధాని నెహ్రూ నేడు లోకసభకు అందచేశారు.

లడక్ మాదిరిగా సిక్కిం భూటాన్‌ల తన భూభాగంలో చేర్చుకొనగలదని చైనా జరిపే ప్రచారాన్ని అవసరమైనదిగా భారత ప్రభుత్వం చైనాను కోరినది.

ఈ ప్రాంతాలను ఆక్రమించుకొనుటకు చైనా సైనిక చర్యల తీసుకొనగలదనిగూడా ప్రచారం చేయబడుతున్నది. భూటాన్ సిక్కింలతో భారత దేశానికిగల ఒప్పందాల అనుసరించి వీని విదేశ వ్యవహారాలకు భారతదేశమే బాధ్యత వహిస్తుంది. వీని ఉత్తర సరిహద్దు ఇండియాచైనా సరిహద్దులుగా భావించ బడవలెను. వల్చిమ టిబెట్‌లోని మిన్సార్‌పై భారతదేశానికిగల సార్వభౌమాధికారాన్ని మన్నించాలని వల్చిమ టిబెట్‌లోని టైలాస్ వద్దగల భూటాన్ లంకలపై ఆధిపత్యాన్ని భూటాన్‌కు ఇచ్చివేయాలని గూడా భారత ప్రభుత్వం కోరింది.

ఈ శ్వేతపత్రం నూరు పేజీలలో కలదు.

సింధునదీ జలాల ఒప్పందం

భారత ప్రభుత్వం ధృవీకరించినదని నెహ్రూ ప్రకటన

కొత్తఢిల్లీ, నవం 14

ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య కుదిరిన సింధు నదీ జలాల ఒప్పందాన్ని భారత ప్రభుత్వం ధృవీకరించినదని నేడు లోకసభలో ప్రధాని నెహ్రూ తెలిపారు.

ఈ ఒప్పందాన్ని ధృవీకరించడం వల్ల సభయొక్క ఆర్థిక హక్కులపై తీవ్రమైన ప్రభావం పడినదని సభయొక్క ఆమోదాన్ని తొలుత పొందవలసిఉండెనని ప్రజా సోషలిస్టు పార్టీ నాయకుడు ఆశోక మెహతా ఆక్షేపణ లేనందీయగా స్పీకర్ దానిని తోసివేశారు.

రాజ్యాంగం ప్రకారం ప్రభుత్వానికి ఒప్పందాలు చేసుకొని అమలు పరచే అధికార మున్నదని దానికి సంబంధించిన బిల్లు చర్చకువచ్చినప్పుడు సభ్యులు దానిని చర్చింపవచ్చునని అన్నారు.

ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్ చట్టం

20 మంది పనిచేసే సంస్థలకుగూడా విస్తరణ

కొత్తఢిల్లీ, నవం 14

ఇరువది అంతకు ఎక్కువ మంది పనిచేసే సంస్థలకు గూడా ఉద్యోగుల ప్రావిడెంటుఫండ్ పథకాన్ని వర్తింపచేస్తూ లోకసభ ఈచట్టాన్ని విస్తృత పరిచింది. ఇప్పటివరకు 15లేక అంతకు ఎక్కువమంది పనిచేసే పరిశ్రమలకే ఈచట్టం అనువర్తిస్తూ ఉండెను.

...—

కాండ్లా రేవులో స్వేచ్ఛా వాణిజ్య మండలం

అహ్మదాబాద్, నవం 14

కాండ్లారేవువద్దఉవందలఎకరాల స్థలంలో స్వేచ్ఛా వాణిజ్య మండలం ఏర్పరచబడగలదని గుజరాత్ మంత్రి రసిక్‌లాల్ పారిఖ్ తెలిపారు.

ఇండియా-చైనా సరిహద్దు

గత సెప్టెంబరునుండి కొన్ని స్వల్ప సంఘటనలు జరిగాయని ప్రధాని నెహ్రూ

కొత్తఢిల్లీ, నవంబర్ 14

గత సెప్టెంబరులో పార్లమెంటు సమావేశం వాయిదా పడినప్పటినుండి ఇండియా, చైనా సరిహద్దులో మన భూభాగంలోకి చైనా గస్తీబృందాలు కొన్ని స్థలాలలో చొచ్చుకుని వచ్చాయని కాని అవి చాలా స్వల్పమైనవని లెక్కకు తీసుకోదగినసంఘటనలు కావని ప్రధానినెహ్రూ నేడు ప్రారంభమైన లోకసభ శీతాకాల సమావేశంలో తెలిపారు.

ఈ సంవత్సరం సెప్టెంబరు 9వ తేదీ తర్వాత ఇండియా చైనా సరిహద్దులో ఏమైనా ఉల్లంఘనలు జరిగినవా అని పి. సి. దేవ్, పి. కె. దేవ్ ప్రశ్నించగా ప్రధానినెహ్రూ పైసమాధానాన్ని ఇచ్చారు.

ఈస్థితిలో ఇండియా చైనా అధికార బృందాలు సంప్రతింపులు సాగించడంవల్ల ఏమైనా ప్రయోజనం ఉండగలదా? అనివీరడుగగా ఈ స్వల్ప సంఘటనలకు, సంప్రదింపులకు ఎట్టి సంబంధం లేదన్నారు.

3 వాయిదా తీర్మానాల త్రోసివేత

లోకసభలో తొలినాటి విశేషం

కొత్తఢిల్లీ, నవంబరు 14

ఉత్తర ప్రదేశ్‌లో రాజ్యాంగం అమలు స్తంభన, పంజాబ్‌లోని కర్నల్ హత్య కేసులో సుప్రీంకోర్టు తీర్పుపై సోషలిస్టుసభ్యులు వాయిదా తీర్మానాల ప్రతిపాదింప దలవగా లోకసభ స్పీకర్ శ్రీ అనంతశయనం అయ్యంగార్ అనుమతి నిరాకరించారు.

ఉత్తర ప్రదేశ్‌లో వరదలకు సంబంధించిన మరో వాయిదా తీర్మానాన్ని గూడ నిరాకరించారు.

ప్రభుత్వోద్యోగుల సంక్షేమం

పదిమంది సభ్యులతో సమన్వయ సంఘం

కొత్తఢిల్లీ, నవం 14

కేంద్ర ప్రభుత్వోద్యోగుల కందరకూ ఒక సమన్విత సంక్షేమ కార్యక్రమం రూపొందించడంలో తొలి చర్యగా ఢిల్లీలో ఒక సంఘాన్ని నియమించారు.

కేంద్ర ప్రభుత్వోద్యోగుల సంక్షేమ కార్యక్రమాలను సమీక్షించి, ఒక శాఖ అనుభవాలను మరొకశాఖకు అందజేయడం సంక్షేమ విధానాలను గురించి, కార్యక్రమాలను గురించి ప్రభుత్వానికి సలహాయివ్వడం, కేంద్ర ప్రభుత్వోద్యోగులు నెలకొల్పిన సహకార సంఘాలకూ, తదితర సంక్షేమ సంస్థలకూ సహాయపడేందుకు ఒకే పద్ధతిని రూపొందించడం - యివే యీ సంఘం నిర్వహించవలసిన విధులు.

ఇట్టి సంఘాన్నొకదానిని నియమించాలని రెండవ వేతన నిర్ణాయక సంఘం సిఫార్సు చేసింది.

ఒక సంబంధమైన వ్యవహారాలను యీ సంఘం పరిశీలించదు అందువల్ల యీ సంఘం సాలుకు ఒకటి, రెండు సార్లు మాత్రమే సమావేశాలు ఏర్పాటు చేసుకోనక్కరలేదు

సంక్షేమశాఖ ప్రధానోద్యోగి ఈ సంఘానికి కార్యదర్శి పనిచేస్తారు అధ్యక్షుని సూచనల ప్రకారం యీ సంఘ సమావేశాలను ఏర్పాటు చేస్తారు.

నదీజలాల వివాద పరిష్కారానికి ట్రిబ్యూనల్

కావాలని ప్రొఫెసర్ గాడ్గిల్

పూనా, నవంబర్ 14

కృష్ణా గోదావరి జలాల పంపకానికై కేంద్ర ప్రభుత్వం ఒక ట్రిబ్యూనల్‌ను ఏర్పాటు చేయాలని దక్కన్ అగ్రికల్చరల్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రొఫెసర్ డి. ఆర్. గాడ్గిల్ పేర్కొన్నారు.

ఇట్టి అంతర్ రాష్ట్రీయ వివాదాల పరిష్కారానికి నిర్దిష్టమైన సూత్రాలను నియమాలను ఏర్పరచవలసి ఉన్నదని వీరన్నారు.

కాంగోనుండి వచ్చిన భారతీయులు

కొత్తఢిల్లీ, నవంబర్ 14

ఈమధ్య కాంగోలో కల్లోలము ప్రారంభమైనది మొదలుగా ఇప్పటివరకు 21 మంది భారతీయస్త్రీలు పిల్లలు ఆదేశంనుండి భారతదేశానికి తిరిగి వచ్చారనివిదేశాంగ వ్యవహారాల పార్లమెంటరీ కార్యదర్శి తెలిపారు.

కూజీ బీడీ ఫ్యాక్టరీ కార్మికుల సమ్మె విరమణ

వరంగల్, నవంబరు 14

వరంగల్‌లోని కూజీబీడీ ఫ్యాక్టరీకి చెందిన దాదాపు 800 కార్మికులు సమ్మెను చాలిచి పనిలో ప్రవేశించారు. వీరు ఈ నెల 9వ తేదీనుంచి సమ్మె చేస్తున్నారు.

డిస్టిక్ట్ లెక్చర్

మిర్యాలగూడ (నల్గొండ)

శ్రీ మహమూదలీ ఖాన్ సాహెబ్ ఇట్లు వ్రాయుచున్నారు. కొన్ని దినముల నుండి కంటి బాధ వాడుచున్నాను. లోగడ వాడిన అద్దములు మార్చవలసి వచ్చినది. చదువుటకు వ్రాయుటకు చాల ఇబ్బందిగా ఉండెను. ఈ తడవ డాక్టర్ లుఖ్మాన్ గారితో నేత్రపరీక్ష చేయించి కంటిబోడు ఎన్నుకొనుటకు నిర్ధారించితిని. ఆదేప్రకారం 1960 జులై 4 వ తేది డాక్టర్ గారి షోరూం "జనతా ఆప్టిక్స్" నిజాంపాలెరోడ్ హైదరాబాద్ పోయి లుఖ్మాన్ గారిచే పరీక్ష చేయించుకొంటిని. తన కర్మాగారము నుండియే ఒక బోడు చేయించిఇచ్చిరి. చాల అనుకూలముగా నున్నది. నేను షోరూంలో గడిపిన కొద్ది సమయములో డాక్టర్ గారి విధేయత రోగులతో వారి ప్రవర్తన నాకు చాల సంతోషము అగపించినది. ప్రజలలో వీరి పలుకుబడి చాల అధికమని గ్రహించితిని. రోగులయెడ ప్రేమాదరాలు ప్రకటించును. నేత్రపరీక్షా నిపుణుల కుటుంబము లోని వారు. మంచినేర్పరి మూడు తరముల నుండి ఈ నేత్ర చికిత్స చేయుచున్నారు. వీరి షోరూం ఏర్పాట్లు చూచి నాకు చాల ఆనందము కలిగినది. ఇందు పనిచేయు ఉద్యోగులు, పనివారు చాల క్రమశిక్షణతో మెలగుచుందురు. నిజానికి డాక్టర్ లుఖ్మాన్ గారు చాల దీర్ఘానుభవముగల నేత్రపరీక్షా నిపుణులు. తన వృత్తిలో చాల ఖ్యాతిగలవారు. అవసరము గల ప్రజలకు వీరి అనుభవమునుండి తప్పక లాభపడగలరని ఆశిస్తూ డాక్టర్ గారి పురోభివృద్ధికి వారి ఆరోగ్యమును ఆశిస్తున్నాను.

సం:

మీరును మీ కంటి జబ్బుల నివారణకు కంటి అద్దములకొరకు దేశపు ప్రఖ్యాత నేత్ర చికిత్సా నిపుణుని సేవను పొందండి.

నోట్ :- స్త్రీలకు ప్రత్యేక వర్జా ఏర్పాటు కలదు.

ప్రకటన

శ్రీ ఆర్. శేషారావు సా॥ నల్లపల్లి తా॥ నర్సాపూరుగారికి ఇందుమూలమున తెలియజేయడమేమనగా మీరు ఇంతకు పూర్వం నా తరఫున మొఖ్యారునామా అంగా నియమించబడిపుంటిరి కాని మీరు నా పనులు సరిచూడనందున నేటినుండి మీ మొఖ్యారునామా ఆం నుండి తొలగించనైనది. మీరు ఈ తేది నుండి నాకు సంబంధించిన యేవిధమైన పనులు నెరవేర్చకూడదు.

ఇట్లు

రోమరాజు రంగనాయకమ్మ

భర్త వెంకటనర్సింహారావు

సా॥ సరికొండ తా॥ కలకూరి

ప్రకటన

ఇందుమూలముగా శ్రీమతి కొమరమ్మకు తెలియపర్చడము యేమనగా! నీవు నా యొక్క అనుమతిలేకుండ వెళ్లిపోయి 6 నెలలు గడిచినది. నీ విషయమై నీవు యెన్నియో స్థలములు వెదికినప్పటికీ జాడ తెలియదాయెను. ఇప్పటినుండి 1 వారము రోజులు గడువు యిస్తున్నాను. ఈలోగా రాకుంటే వేరే వివాహము చేసుకోగలను. తరువాత నా పై యెట్టి క్లెయిము తెల్లజాలదు.

సం. లింగయ్య
S/o వెంకయ్య
సన్నపరగర్ లేబర్ కాలని.
(ఆం. ప్ర.)

14 వ గంయుక్త వారము

పి. వి. వి. యస్ యం. వారి

భక్త విక్రమార్క

(తెలుగు)

దీపక్ మహల్

హైదరాబాదు

అజంతా

సికింద్రాబాదు.

రోజు 2 ఆటలు: 6-00, 9-30 గం:

రాజరాజేశ్వరి- వాంగల్

—అమర్ పిక్చర్స్ విడుదల

Nima

కార్తీక సం॥ కార్తిక బహు ఏకాదశి
ప 11-28 ఉ ఫ 8-45
వ 5-18 మ: 6-50 వరకు
(శాలివాహన శకము: 24-8-1882)
1960 నవంబరు 15 మంగళవారము

"విసుము గుణవంతుఁ
డొకరుఁడు, ధనవంతుం
డైన యొక్క ధరణీ
నాథుం దనసూడుసీరకై
కాంచన మడిగి తదీయ
బాలి శత్వము పెర్మిన్"
- భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్. నెం. 35280

1960 నవంబరు 15

మంగళవారము

శ్రీ జవహర్లాల్ నెహ్రూ

భారత ప్రధాన మంత్రి శ్రీ జవహర్లాల్ నెహ్రూకు డెబ్బది యొకటవ జన్మదినోత్సవము దేశమంతటనుజరిగినది. శ్రీనెహ్రూ తమ జీవిత యాత్రలో డెబ్బది యొక్క మజిలీలనుదాటి డెబ్బది రెండవమజిలీలో ప్రవేశించినారు. శ్రీ నెహ్రూ జన్మ దినోత్సవము నకు ఒక విష్టత గలదు. ఇతరుల జన్మదినోత్సవాల వలె గాక యీ జన్మదినోత్సవము బాలల దినోత్సవముగా నిర్వహింపబడు చున్నది. ఈనాడు దేశములోని బాల బాలికలు వేడుకలు, వినోదాలు జరుపుకొనుచు, తమ భవిష్యత్తును గూర్చి స్వర్ణ స్వప్నములను కనుచుందురు. శ్రీ నెహ్రూకు పిల్లల మీద అపారమైన అభిమానము. ఎంతటి ముఖ్య కార్యక్రమాలలో నిమగ్నులై ఉన్నప్పటికిని పసి పిల్లలను జూచినంతనే తమ కార్యభారము క్షణమాత్రము విస్మరించి పిల్లలతో కలసిపోయి శ్రీ నెహ్రూ ఆటలాడు దృశ్యము భారతీయు లందరికిని సుపరిచితమైనది. పసిపిల్లల హృదయాల వలె శ్రీ నెహ్రూ హృదయము నిష్కపటమైనది; కోమలమైనది; అమాయికమైనది; ఈ ప్రత్యేకత ఆయన వ్యక్తిత్వము యొక్క విశిష్టతలలోముఖ్యమైనది. నిన్నటి శ్రీ నెహ్రూ జన్మదినోత్సవ సందర్భమున ప్రత్యేకముగా పిల్లల కొరకొక భారతదేశ చరిత్రను భారత ప్రభుత్వ బ్రాడ్ కాస్టింగ్ శాఖవారు ప్రకటించినారు. ఈ చరిత్ర భారతీయ భాషలన్నింటిలోను ప్రచురణకాగలదని ఆశించుచున్నాము.

సుమారొక అర్ధశతాబ్దానికి పైగా శ్రీ నెహ్రూ భారత రాజకీయ రంగములో చుక్కలలో సూర్యునివలె, మహా మహులైన నాయకులమధ్య ప్రకాశించినారు. ఈ యేబది యేండ్లలో జరిగిన సంఘటనలు ప్రత్యేకముగా వివరించవలసిన ఆవశ్యకతలేదు. భారత జాతీయోద్యమము, దానికి గాంధీజీ నాయకత్వము, గాంధీజీ అడుగుజాడలలో శ్రీ జవహర్లాల్ ప్రభృతులైన నాయకుల కృషి, తరువాత స్వాతంత్ర్య ప్రాప్తి, ఆపిమ్మట నవ భారత రాజ్యాంగ నిర్మాణము, తదనుసారము భారత పరిపాలనా నిర్వహణ, భారత దేశాభివృద్ధి కార్యక్రమాలు మొదలైన ఘట్టాలు భారత పౌరులందరికిని బాగుగా [illegible] యున్నవి. ఈ ఘట్టాలలో [illegible] దానికి [illegible] ఆయనకు [illegible] ప్రజాస్వామిక [illegible] నాయకత్వము [illegible]

ధానుడు గాంధీజీ యైనచో ప్రధాన నాయకుడు జవహర్లాల్. ఈ విధముగా గడచిన నాలుగైదు దశాబ్దాల భారత దేశ చరిత్రయే జవహర్లాల్ జీవిత చరిత్ర. జవహర్లాల్ కు భారత దేశానికిగల అవినాభావ సంబంధము నవభారత చరిత్ర నిరూపించు చున్నది.

శ్రీ జవహర్లాల్ గుణగణాలను ప్రస్తుతించవలసిన అవశ్యకత గలదు. ఈప్రయత్నము దివిటీతో దివాకరునిజూపించు ప్రయత్నము వంటిది. ఇంగ్లండులో హాలో, కేంబ్రిడ్జి విద్యా సంస్థల యందు చదువు కొనిన సంవత్సరాలను వదలిపెట్టినచో శ్రీ నెహ్రూ జీవితమునకు రంగస్థలము భారత రాజకీయ రంగమే యని చెప్పవచ్చును. శ్రీ నెహ్రూ గొప్ప రచయిత, విజ్ఞాని, మేధావి; ఆయనవలె ఆంగ్లభాషను వ్రాయగలవారు, మాట్లాడగలవారు మన దేశములో లేరనిచెప్పినచో అతిశయోక్తి కాజాలదు. ప్రపంచ రాజకీయాలను గూర్చి శ్రీ నెహ్రూకుగల పరిజ్ఞానము అద్వితీయమైనది. శ్రీ నెహ్రూ మాతృదేశము కొరకు గావించిన త్యాగము సుప్రసిద్ధమైనది. భారతదేశాభివృద్ధికి ఆయన జీవితమును అంకితము గావించినారు. మహోత్తమమైన యీ సద్గుణసంపదతో పాటు శ్రీ నెహ్రూ ప్రత్యేకతను వివరించు విశిష్టతలు మరికొన్ని గలవు. పైన వివరించినట్లుగా ఆయన హృదయము పసిపిల్లల హృదయము వలె సుకుమారమైనది; నిష్కపటమైనది. కావుననే భారతదేశములోశతాబ్దాలనుంచి జీర్ణించి పోయిన దారిద్ర్యమును జూచిఆకటనకనకలాడుచు, ఎంత కష్టపడినప్పటికిని, రెండుపూటలు కడుపునిండ తిండిలేక, ఒడలినిండ బట్టలేక, నిలువ నీడలేక కృశించుచున్న కోట్లకొలది దీనజనులను గాంచినప్పుడు ఆయన హృదయము కరిగి పోవు చుండును. ఆనాడు సమస్త సంపదల మధ్య భోగ జీవనము గడుపుచుండిన గౌతమబుద్ధుడు, తన దారిలో కనుపించిన ప్రజల దీనావస్థను గాంచి, సర్వసంగ పరిత్యాగము గావించినట్లు శ్రీ జవహర్లాల్ నెహ్రూ గూడ సమస్తసంపదలను వదలిపెట్టి దేశములోని దీనజనుల ఉద్ధరణకై కంకణము గట్టుకొన్నారు. శ్రీ నెహ్రూ విధానమునకు మనము యేమి పేరు పెట్టినప్పటికిని, దానిని సామ్యవాద మనినప్పటికిని, మరేవాద మనినప్పటికిని గౌతమ బుద్ధుని జీవకారుణ్యమువంటిదే యీనాటి జవహర్లాల్ పీడిత మానవుల సముద్ధరణ కార్యక్రమమని నిస్సందేహముగాచెప్పవచ్చును. సమస్త జనులకు సమాన అవకాశాలు లభించి, సామాజిక వ్యత్యాసాలు తొలగిపోయి, దారిద్ర్యమునశించవలెనను నదియే ఆయనలక్ష్యము. భారత దేశాభివృద్ధి ప్రణాళికలన్నింటి ఆశయము గూడ ఇదియే. కొందరు చెప్పినట్లుగా శ్రీ నెహ్రూ నిరీశ్వరవాది కాడు. మానవసేవయే ఆయనకు మాధవసేవ. జీవితములోని శాశ్వతమైన సత్యాలను ఆయన నిరభ్యంతరముగా అంగీకరించు చుండును.

డెబ్బది రెండు సంవత్సరాలయుక్తుడైన శ్రీ జవహర్లాల్ నెహ్రూకుమహాహృదయపూర్వకమైన శుభాకాంక్షలు. ఆయనకు భగవంతుడు నూరు సంవత్సరములు ఆయుష్యము లభింపజేయవలెనని మా ప్రార్థన. ఇంకను అనేక సంవత్సరాలు భారతదేశానికి ఆయననాయకత్వము లభించవలెనని యు, ఆయన మార్గదర్శనమున భారత ప్రజాస్వామిక వ్యవస్థ సుస్థిరత్వము కలుగుటకు [illegible]

సహకారారోగ్య భీమా పథకం

కేంద్రం ఆమోదానికై రాష్ట్ర ప్రభుత్వం పంపిన వివరాలు

హైదరాబాద్, నవం 14

ఒక సహకారారోగ్య భీమాపథకాన్ని పట్టణాలలోను, గ్రామాలలోనుకూడా అమలుపరచడానికి కేంద్ర ఆమోదాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కోరింది. ఈ పథకానికి కేంద్ర ఆమోదం లభిస్తే దేశంలో ఆంధ్రప్రదేశ్ యిట్టి పథకాన్ని ప్రారంభించిన మొదటి రాష్ట్రం కాగలదు.

మొట్ట మొదట యీ పథకం ఒక పైలట్ ప్రాజెక్టుగా యేర్పాటవుతుంది ఏటా రు. 8,4,5100 ఖర్చుగల నాల్గు యూనిట్లు యీ పథకం ప్రకారము యేర్పాటవుతాయి భీమా పొందిన వారినుండి యీ యూనిట్లకు వచ్చే ఆదాయం రు. 800000 ఉంటుం దనుకుంటున్నారు, కాబట్టి మిగిలిపోయే లోటును సగం కేంద్రం భరించగలదు.

ఈ సహకారారోగ్య భీమాపథకం ఒక స్వతంత్ర కార్పొరేషన్ ద్వారానో, ట్రస్టుద్వారానో నిర్వహింప బడుతుందని తెలుస్తున్నది. కేంద్రం గ్రాంటు లేక రాష్ట్ర గ్రాంటు, భీమా దారులవిరాళాలు, జీవితభీమా కార్పొరేషన్ దీర్ఘకాలిక ఋణం మున్నగు వాటి ద్వారా పథకానికి ధనసేకరణ జరుగుతుంది.

ఈ పథకాన్ని నిర్వహించే కార్పొరేషన్ కు ఆరోగ్యశాఖమంత్రి అధ్యక్షుడుగాఉంటారు ఆరోగ్య,ఆర్థిక,ప్లానింగ్ శాఖల కార్యదర్శులు, ప్రజారోగ్య శాఖ డైరెక్టర్లు, మరో నల్గురు శాసన సభ్యులు కార్పొరేషన్ సభ్యులుగా ఉంటారు.

ఈ పథకంక్రింద యేర్పాటయ్యే నాల్గు యూనిట్లు ఒక్కొక్కటి 5 వేల కుటుంబాలకు ఉపకరిస్తుంది.

ఈ పథకం పానెల్ పద్ధతి, సర్వీసు పద్ధతి అను రెండు రకాలుగా పని చేస్తుంది. పానెల్ పద్ధతిలో 5-10మంది ప్రయివేటు డాక్టర్లు ఏర్పాటై ప్రతి డాక్టరుకు 500-1000 కుటుంబాలు అప్పగింప బడుతాయి. వీరికి ప్రతి భీమా కుటుంబానికిగాను ఏడాదికి రు. 8- రు. 6 ఇవ్వబడుతాయి. సర్వీసు పద్ధతిలో 25 వడకలుగల ఆసుపత్రి ప్రతి యూనిట్ కుటుంటుంది. ఇందులో 5 గురు మగ అసిస్టెంటు సర్జన్లు, 3 ఆడ అసిస్టెంటు సర్జన్లు ఉంటారు. మగ డాక్టరుకు 1000 కుటుంబాలు, ఆడ డాక్టరుకు 2500 కుటుంబాలు అప్పగించ బడుతాయి. ఈ యూనిట్లకు చెందు ఒక్కొక్కదాని కొక్క పరవధరల మందుల దుకాణాలు ప్రజల సౌకర్యార్థం యేర్పాటవుతాయి.

(నేషన్)

తంగెడ ప్రమాద బాధితులు

మరో నల్గురికి ఎక్స్ గ్రాషియా సహాయం

హైదరాబాద్, నవం 14

తంగెడ బోటు ప్రమాదం సందర్భంగా నష్టపోయిన ముత్యాలంపాడు వాస్తవ్యులగు యీ దిగువ నల్గురికి కూడా ప్రభుత్వము ఎక్స్‌గ్రాషియా సహాయం అందజేసింది. (ఇంతకు మునుపు 12గురికి సహాయంజరిగిఉంది)

శ్రీమతి కొత్త సీతారామమ్మ (ముత్యాలంపాడు-రు. 1400, శ్రీమతి ముక్కెళ్ళ గురుమహాలక్ష్మమ్మ (రు. 1000), శ్రీమతి మేడ ఈశ్వరమ్మ (రు. 800), శ్రీమతి బండి రాధాకృష్ణయ్య (రు. 800)

అమితంగా పాలుయిస్తున్న బ్రిటన్ గోవులు

లండన్, నవం 14

బ్రిటన్ లోని గోవులు ఏడాదికి అదనముగా మూడు కోట్ల గాలన్ల పాలను యిస్తున్నవి-

ఈ పరిస్థితి యిదేవిధంగా కొనసాగితే యుద్ధానికి ముందున్న నాలుగు సంవత్సరాలికంటె రెండింతలు పాల కేంద్ర నిర్వాహకులు ఉత్పత్తి చేసినట్లు అవుతుంది.

పాలకేంద్ర నిర్వాహకులు ఎక్కువ కావడంవల్ల దేశంలో యెక్కువ ఆవులు పెంచబడి పాలను అధికంగా యిస్తున్నవి.

పాలు, పాల నుండి తయారయ్యే యితర పదార్థాల అమ్మకానికిగాను వచ్చే సంవత్సరంనుండి రెండు లక్షల పౌన్లను ప్రచారానికిగాను వెచ్చిస్తారు.

నరియు, కుల, మత, వర్గ, వర్ణ విచక్షణలులేని సమాజ స్థాపన జరుగవలెననియు యీ సందర్భమున భారత పౌరులు ఆశించుచున్నారు. శ్రీ [illegible] తపస్సు యుదిస్తే.

తెలుగులో బాలల గ్రంథాలకు బహుమతి

కొత్త ఢిల్లీ, నవంబర్ 18

బాలసాహిత్యంలో ఆరవ పోటీ బహుమతులను కేంద్ర విద్యా మంత్రాలయం నేడు ప్రకటించింది.

ఈ బహుమతులలో నాల్గు వెయ్యి రూపాయలవి, ఇరువదిఒకటి ఐదు వందల రూపాయలవి కలవు. వగదుబహుమతులు కాక ఈ పుస్తకాల ప్రతులు రెండు వేల చొప్పున పాఠశాలల గ్రంథాలయాలు పిల్లల కేంద్రాలలో పంపకానికి కొనబడగలవు.

తెలుగులో శ్రీ విస్సా అప్పారావు వ్రాసిన ఆకాశము అను గ్రంథానికి రు. వెయ్యి బహుమతి లభించినది.

రు. 500 బహుమతులు తెలుగులో జంతువురాణానికి రచయిత ఎస్. ఎల్. నరసింహారావు బొమ్మలగౌతమ బుద్ధుడు రచయిత వేదుల కామేశ్వరరావుకు లభించినవి.

తమిళల్లోబాలలగ్రంథాల ప్రచురణ

మద్రాసు, నవంబరు 14

బాలల దినోత్సవం సందర్భముగా బాల రచయితల సంఘమువారు తమిళంలో 18 బాలల పుస్తకాలను ప్రచురించారు. నిన్న వీటికి న్యాయమూర్తి శ్రీ పి ఎస్. కైలాసం ఆవిష్కరణోత్సవం జరిపారు. ఈ పుస్తకాల సెట్ ను ఆయన హాజరయిన ప్రతి బాలునికి బహూకరించారు.

ప్రగాఢమవుతున్న ఫ్రాంక్ పశ్చిమసద్భావాలు

మద్రాసు మాజీ మేయరు శ్రీమతి తారాచెరియన్ పర్యటనానుభవాలు

వాషింగ్ టన్, నవంబర్ 14

మద్రాసు మాజీమేయర్ శ్రీమతి తారా చెరియన్ అమెరికన్‌లకు పసియన్‌లకు సాంస్కృతిక సంబంధాలు ప్రగాఢమవుతున్నందుకు హర్షం వెలిబుచ్చింది. ఫ్రాంక్ పశ్చిమ సంబంధాలు "ఫలప్రదమవుతూండటం" తనకెంతో సంతోషంగా ఉందని వాషింగ్టన్ ఈవెనింగ్ స్టార్ ప్రచురించిన ఒక ఇంటర్వ్యూలో ఆమె వ్యక్తం చేసింది.

అమెరికా కార్మిక శాఖ తాలూకు మహిళా బ్యూరోలో పనుపున శ్రీమతి చెరియన్ అమెరికాలో 60 రోజుల పాటు పర్యటిస్తున్నది.

అమెరికా పర్యటన తొలిఘట్టంలో ఆమె హవాయిలో రెండు వారాల పాటు గడిపి అక్కడిమహిళాసంస్థలను అమెరికన్ ఎన్నికల సరంభాన్ని పరిశీలించింది.

"విజ్ఞాన సముపార్జన అధికమవుతున్న ఈ రోజులలో ప్రపంచములోని వివిధ మతాల వారిలో ఇతర మతాల పట్లగల దురభిప్రాయాలు, దుర్భింతలు పూర్తిగా సమసిపోవాలి" అని ఆఇంటర్వ్యూలో ఆమె ఉద్ఘాటించింది.

ముగ్గురు పిల్లలతో సహా స్త్రీఆత్మహత్య

సికాస్, నవం 14

అంజనుజిల్లా నిరాధన గ్రామంలో ఒక స్త్రీ తనముగ్గురు పిల్లల్ని బావిలోనికి త్రోసి తర్వాత తానూపడి ఆత్మహత్య చేసుకొన్నది. గృహ కలహాలవలన ఆమె యీ చర్య గయికొన్నదని తెలుస్తున్నది.

గుజరాతులో మొటమొదటి దంత వైద్యకళాశాల

రాజ్‌కోట్, నవం 14

గుజరాతుప్రభుత్వం బరోడాలో దంత కళాశాలను నెలకొల్పాలనినిశ్చయించింది. మొత్తం గుజరాతురాష్ట్రానికి యిదే మొదటి దంత కళాశాల.

ఐదేండ్ల కోర్సును ప్రారంభిస్తారు.

హోటళ్లలో, క్లబ్బుల్లో మద్య పానంపై నిషేధం

మద్యపాన వ్యవహారాల కేంద్ర మండలి సూచనలు

న్యూఢిల్లీ, నవం 14

బహిరంగంగా నల్లు రూ కూడే ప్రదేశాలుఅగుహోటళ్లు, క్లబ్బులు, రెస్టారెంట్లలో మద్యపానాన్ని నిరోధించాలని మద్యపాన వ్యవహారాల కేంద్ర మండలి సూచించింది.

14 గురు సభ్యులుగల మద్యనిషేధ వ్యవహారాల కేంద్రమండలి తనరెండు రోజుల సమావేశాన్ని నిన్న ముగించింది. సమావేశానికి హోం వ్యవహారాల మంత్రి శ్రీ బి. ఎన్- దాతార్ అధ్యక్షత వహించారు.

మద్యనిషేధంలేని ప్రాంతాలనుండి పరిసరాల్లోని నిషిద్ధ ప్రాంతాల్లోకి దొంగచాటుగా సారా యిత్యాదిమత్తు ద్రవ్యాలు రవాణాచేయడం నిరోధించేందుకు వివిధచర్యలనుగురించికూడా యీ సమావేశంవారు చర్చించారు. మద్యనిషేధం లేని రాష్ట్రాల చుట్టు పక్కలైన నిషేధ ప్రాంతాన్ని ఏర్పాటుచేయాలని కూడా భావించబడింది.

నిషేధ ప్రాంతాలలో దొంగతనంగా సారా తయారుచేయడం అపించాలంటే ప్రభుత్వాలు తలపెట్టదలిచిన చర్యల్ని కేంద్రమండలికి వంపాల్సిందిగా రాష్ట్రాలను కోరడం జరిగింది.

మద్యపానాన్ని ప్రోత్సహిస్తూ కానించబడే ప్రకటనలు, పోస్టర్లు మున్నగునవి నిలిపివేయించబడాలని కూడా సూచించబడింది.

చాలారాష్ట్రాల ప్రతినిధులు యిలాంటి ప్రచారము, ప్రకటనలు మారాష్ట్రాలలో జరగడం లేదని తెలిపారు. చాలా రాష్ట్రాలలోగంజాయి, భంగు నిషేధించబడినాయట.

పారిశ్రామిక తదితర అభివృద్ధి కేంద్రాలకు సమీపంలోఉన్న తాగుడు దుకాణాల్ని మూసివేయాలని కూడా కేంద్రమండలి సూచించింది. జనం నివసించే ప్రాంతాలకు దూరంగా యీ దుకాణాల్ని (గ్రామాల్లో) ఏర్పాటు చేయాలని సలహా యివ్వబడింది.

సమాజాభివృద్ధి కేంద్రాలలోని కార్యక్రమంలో మద్యనిషేధంకూడా ఒక నిర్మాణ కార్యక్రమంగా చేర్చాలని కోరబడింది.

జపాన్ యువరాజు కరాచీ ప్రయాణం

కలకత్తా, నవం 14

జపాన్ యువరాజు అకిహిటో యువరాణి మిచికో నేటి ఉదయం విమానంలో కరాచీకి బయలుదేరి వెళ్ళారు. ఆయన రెండురోజుల పాటు అనధికార పర్యటనలో యిక్కడ ఉన్నారు.

వారికి ప్రముఖుల నేకులు ఘనమైన వీడ్కోలిచ్చారు- బయలుదేరేముందు వారు అక్కడచేరిన జపాన్ పౌరులతో మాట్లాడారు.

వారు ఇరాన్, ఇథియోపియాలలో పర్యటించిన తరువాత అధికారికంగా భారతదేశంలో పర్యటిస్తారు

కృష్ణాజలాల సమస్య

మైసూరు ఎం. పి. లతో

శ్రీ జత్తి చర్చలు

న్యూఢిల్లీ, నవం 14

కృష్ణాజలాల పంపిణీ సమస్యను గురించి, ఆంధ్ర- మైసూరు వివాదం గురించి, మైసూరు ముఖ్యమంత్రి శ్రీ డి. దేవరాజ్ అర్స్ న్యూఢిల్లీలో ఉన్న మైసూరు ఎం. పి. లతో చర్చించారు. మైసూరు మంత్రులు శ్రీ చెన్నబసప్ప, శ్రీ రాచయ్య కూడా హాజరయ్యారు. మైసూరు అభిప్రాయాల్ని తెలుపడానికి శ్రీ చెన్నబసప్ప ప్రధానిసహాయిను కలుస్తారని తెలుస్తున్నది

ఆంధ్రప్రదేశ్ హరిజనయువక సంఘేమ సంఘం

హైదరాబాద్, నవం 14

శ్రీ ఎస్. వి. కృష్ణ కన్వీనర్ గా మరో ముగ్గురు అడ్‌హాక్ కమిటీసభ్యులుగా ఆంధ్రప్రదేశ్ హరిజన యువక సంఘేమ సంఘం గతరాత్రిఏర్పడింది.

ఈ సంస్థ యువజన విద్యార్థుల సాంఘిక ఆరిక, విద్యాభివృద్ధికి కృషి చేస్తుందని కన్వీనర్ అన్నారు. ఉభయ సభలలోని వివిధ ప్రాంతాల ప్రతినిధుల సమావేశం నవంబర్ ఆఖరి వారములో జరిగినప్పుడు సంఘ నిబంధనలు [illegible] బడుతుంది.

ఆంధ్ర, ఒరిస్సా, పంజాబ్ రాష్ట్రాల్లో బియ్యం సేకరణ

న్యూఢిల్లీ, నవం 14

కొత్తగా బియ్యపు నిల్వల్ని సమకూర్చుకోడానికి భారత ప్రభుత్వం వచ్చేనెలలో, ఒరిస్సా, పంజాబ్, ఆంధ్ర ప్రదేశ్ లలో ధాన్యసేకరణను ప్రారంభించగలదని తెలుస్తున్నది.

ఈ ధాన్యసేకరణ బహుశా మధ్య ప్రదేశ్ లోకూడా ప్రారంభంకావచ్చు.

ప్రస్తుతం 1200000టన్నులబియ్యం స్టాకులో ఉన్నాయనీ యీ నిల్వ పరిస్థితి సంతృప్తికరంగానే ఉన్నదనీ భావించబడుతున్నది. అయితే ఒప్పందంపై అమెరికా నుండి మరో పదిలక్షల టన్నులబియ్యం రాగలదు. మరో 20 లక్షలటన్నుల బియ్యం యీ నెలలోనే బర్మానుండి వచ్చే అవకాశముంది- ఇంకా బర్మాతో ఒప్పందం వివరాలు తేలలేదు.

ఐక్యఆరబ్ రిపబ్లిక్, థాయిలాండుల ద్వారాకూడా ఇండియాకు బియ్యం సప్లయి జరుగగలదని తెలుస్తున్నది. ఈ దేశాలతో ఒప్పందాల విషయం ఇంకా ఆలోచనలో ఉంది.

(నేషన్)

నెహ్రూకు పలువురి జన్మదిన శుభాకాంక్షలు

న్యూఢిల్లీ, నవం 14

భారత ప్రధాని నెహ్రూ 71వ జన్మదినోత్సవం నేడు దేశంలోని వివిధ ప్రాంతాలలో పిల్లల దినోత్సవంగా వైభవోపేతంగా జరుపుకోబడింది.

ప్రధాని యింట వందలాది పిల్లలు చేరి జన్మదినోత్సవ అభినందనలు తెలియజేశారు. కొందరు చిన్నచిన్న బహుమతులిచ్చారు. సమీప గ్రామాల ప్రజలు కూడ చాలమంది వచ్చారు. ఒక 70 సంవత్సరాల సోవేపేట వృద్ధుడు మొదటిసారి నెహ్రూను చూచి "నా జీవితంలోని కోరిక నెరవేరింది" అని పాదాభివందనం గావించాడు. అనేకమంది నెహ్రూ మెడ నిండాపూలమాలలు వేశారు.

రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్ నెహ్రూకు ఎర్ర గులాబీపూల గుత్తిని యిచ్చి ఆలింగనం చేసుకొన్నారు. ఇరాన్ కేంద్రమంత్రులు, పార్లమెంటు సభ్యులు, కొందరు గవర్నర్లు, కాంగ్రెసు అధ్యక్షుడు కూడ నెహ్రూ యింటికివచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

పోలీసు కాల్పులకు యిద్దరు మరణం

నంద్యాల సమీపంలోని ఎరుకుల చెరువువద్ద సంఘటన

హైదరాబాద్, నవంబర్ 14

నవంబర్ 12 న కర్నూలు నంద్యాల తాలూకా (కర్నూలు జిల్లా)లోని ఎరుకుల చెరువులో పోలీసులు కాల్పులు సాగించగా యిద్దరు చనిపోవడం మరొకరు, తీవ్రంగా గాయపడటం జరిగింది.

మదన్న, వసప్ప అనే వారి నాయకత్వంలో రెండువర్గాలవారు బళ్ళెములు, కర్రలు, మారణాయుధాలు ధరించి పోరాడారని తెలుస్తున్నది. ఈ సమాచారం చేరగానే పోలీసులు అక్కడికి రాగా వారిని ఎదుర్కొన్నారు. పోలీసులపై రాళ్లు రువ్వబడినవి. దానితో వారు కాల్పులు జరిపారు.

ఇక దుస్సంఘటనలు జరగకుండా నిరోధించడానికై పోలీసు సూపరింటెండెంట్ అక్కడికి సాయుధ పోలీసులతోవచ్చారు పరిస్థితి ప్రశాంతంగా ఉంది.

మహిళలకు హాస్టళ్ళు:

గుజరాతు ప్రభుత్వ నిర్ణయం

రాజ్‌కోట్, నవంబర్ 14

ప్రతి ఐదేసి జిల్లాలకు కలిపి మహిళలకు ఒక్కొక్క హాస్టలును నిర్మించాలని గుజరాతు ప్రభుత్వం నిర్ణయించింది.

ఇంతవరకు రాష్ట్రంలో ఏ ఒక్క ప్రభుత్వ కళాశాలకు హాస్టళ్ళు లేవు.

మొట్టమొదటి మహిళా హాస్టలు అలియాబాద్ లో ప్రభుత్వం ఏర్పాటు చేయబూనింది.

ఇల్లుకూలి ముగ్గురి మృతి

తిరునల్వేలి, నవం 14

ఇక్కడికి సమీపాన ఉన్న శరాదేవి అనుబోట గతరాత్రి ఒక ఇల్లు గూలి ఒక స్త్రీ, ఆమె కూతురు, 12 సంవత్సరాల బాలుడు చనిపోయారు. [illegible] కుయున్న వారిని [illegible] యిల్లు కూలింది.

సంక్షిప్తవార్తలు

జపాన్ యువరాజు రాక

కలకత్తా, నవంబరు 18: జపాన్ యువరాజు అకిహిటో, యువరాణి మిచికో (26)తో కలిసి టోక్యోనుండి జపాన్ ప్రత్యేక విమానములో నిన్న రాత్రి యిక్కడికి వచ్చారు. ఆయన రెండు రోజులపాటు అనధికార పర్యటనలో యిక్కడ ఉంటారు. జపాన్ రాజకుటుంబ సభ్యులు భారతదేశ పర్యటనకు రావడము ఇదేప్రథమము వారు రేపు సోమవారం ఉదయము టెహరాన్‌కు బయలుదేరి వెడుతున్నారు. ఇరాన్, ఇథియోపియాల నుండితిరిగివస్తూఆయనభారతదేశంలో అధికారికంగా పర్యటిస్తారు. ఇరాన్, ఇథియోపియా, ఇండియా, నేపాల్ లలో వారు జపాన్ చక్రవర్తి తరఫున పర్యటిస్తారు.

ప్యారిస్‌కు రాధాకృష్ణన్

న్యూఢిల్లీ, నవం 18: ఉపరాష్ట్రపతి డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్ నేటి ఉదయము విమానములో ప్యారిస్‌కు బయలుదేరారు. ఆయనక్కడ "యునెస్కో" సమావేశములో పాల్గొని నవంబర్ 27న తిరిగి వస్తారు.

అస్సాం కొత్త గవర్నర్

షిల్లాంగ్, నవం 18: జనరల్ శ్రీ నగేశ్ సెలవు కాలములో పనిచేయడానికి శ్రీ విష్ణుసహాయ్ అస్సాం తాత్కాలిక గవర్నర్‌గా పదవీస్వీకారము గావించారు.

మద్రాసు వరదల తగ్గుదల

మద్రాసు, నవం 18: మొన్న ఐదు గురు చనిపోవడానికి కారణమైన మద్రాసు నగరములోని వరదనీరు తగ్గుముఖము పట్టింది. అప్పుడప్పుడు సూర్యరశ్మి కన్పిస్తున్నది. వర్షాలు తగ్గినవి.

భారత ప్రతినిధిగా కాంగోకు

శ్రీ రాజా రామేశ్వరరావు

న్యూఢిల్లీ, నవం 14

పార్లమెంటు సభ్యులు, వరవర్తి రాజా అయిన శ్రీ రామేశ్వరరావును భారత దేశపు ప్రతినిధిగా కాంగోలో పర్యటించుటకు ఐక్యరాజ్య సమితిలోని 15 దేశాల సుహృద్భావ సంఘంలో ఒకరినిగా నియమించారు.

శ్రీ రామేశ్వరరావు యిటీవలనే నైజీరియా స్వాతంత్ర్య దినోత్సవములో భారత ప్రతినిధివర్గ సభ్యులుగా పర్యటించివచ్చారు. వీరు పార్లమెంటరీ సంప్రదింపులకమిటీ, విదేశ వ్యవహారాలలో సభ్యులు.

బనిగండ్లపాడు విద్యార్థుల దుస్థితి లు

బనిగండ్లపాడు, నవం 14

ఖమ్మం జిల్లా బనిగండ్ల పాడు హైస్కూలు పూర్తి విద్యార్థుల సమావేశము అఖిల తెలంగాణా ఉన్నతపాఠశాలల విద్యార్థి సంఘం ప్రధానకార్యదర్శి, యం. వి. నర్సింహారెడ్డి గారి అధ్యక్షతన కె. వి. జి. కృష్ణమూర్తిగారి అధ్వర్యమున జరిగినది. జనగణమన పార్థనగీతముతో సమావేశము మొదలయింది.

స్థానిక విద్యార

ఆకాశవాణి

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

బుధవారం, నవంబర్ 16

ఉ॥ 6-30 సుప్రభాత్, కార్యక్రమ వివరణ, 6-40 భక్తిరంజని, పురందరదాసు కీర్తనలు 7-00 తె-వా, 7-15 కర్ణాటక సంగీతం 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆం.వా, 8-15 హిందీ, 8-30 హిందూస్థానీ సంగీతశిక్షణ 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము (విజయవాడనుండి రిలే) 1-00 మహిళా సమాజం, తల్లులు కూడ తెలుసుకోవాలి, పిల్లల విజ్ఞాన వినోదావసరాలు ప్రసంగము, పిల్లలపాటలు, మాటామంతీ, అమ్మ-పాప, మంగళధ్వని 1-30 శాస్త్రీయసంగీత్ 1-50 తె-వా, 2-00 వాద్య సంగీత్ 2-10 ఉ-వా, 2-20 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ), 2-50 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

3-45 ఉన్నత పాఠశాలలకు 4-15 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 కదంబ కార్యక్రమము (ఉర్దూ) 7-00 తె-వా, 7-15 ఆచాన్ ప్రచాన్, రామచరిత మానసమధ, తులసీ రామాయణ పఠనము 7-30 రేడియో వార్తావాహిని 7-40 విరామసంగీతం 7-45 ఆంధ్రలో బహుశాస్త్ర సాధక పాఠశాలలు, ప్రసంగము 7-55 డాక్యుమెంటరీ, చిత్ర సమీక్ష సి హౌచ్, ఆచార్య 8-00 మద్రాస్ బి వరె 8-30 ఆంగ్లంలో పుస్తకసమీక్ష 7-45 శాస్త్రీయ సంగీత్ 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 ఢిల్లీనుండి రిలే 9-50 సుగమ్ సంగీత్ 10-00 శాస్త్రీయ సంగీత్ 10-30 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

హుయిదరాబాద్-బి

49.02 మీ (6120 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వరె, 8-45 ప్రసార సమాప్తి.

30.86 మీ (9720 కిలోసై)

మ॥ 12-30 హైదరాబాదు ఎ వరె, 2-10 గానామృతం 2-20 కర్ణాటక గాత్ర సంగీతం 2-50 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

3-45 హైద్రాబాద్ ఎ వరె, 4-15 ప్రసార సమాప్తి.

60.12 మీ (499 కిలోసై)

సా॥ 6-00 హైద్రాబాద్ ఎ వరె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము నీరుపోసిన వాట, కోల్డ్‌లేటి ఉమ్మడి వ్యవసాయం, పరిశోధన కేంద్రం-పూళ్ళ, పాట, ఆంధ్రలో వ్యవసాయ పరిశ్రమలు పొగాకు, ప్రసంగము, ఎ.ఎస్. కృష్ణ, ప్రకటనలు, ధరలు, వాతావరణము 7-00 తె.వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, విశేషాలేమిటి? చేయంగల విన్నపాలు 7-30 హైద్రాబాద్ ఎ వరె, 9-00 ఆం.వా, 9-15 సంగీత నాటక గీతాలు 9-30 హైదరాబాద్ ఎ వరె 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, ప్రసార విశేషాలు 6-40 భక్తిరంజని (హైదరాబాద్ నుండి రిలే) 7-00 తె-వా, 7-15 హైదరాబాద్ వరె 7-45 సంగీత శిక్షణ 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, తెనాలి రామన్న, సీరియల్ నాటిక (నాల్గవభాగం) రచన: నీలం రాజు శ్రీనివాసరావు, రిహార్డులు, విశోద యాత్ర; ఎల్లో రాకి 1-00 మహిళా సమాజం (హైద్రాబాద్ నుండి రిలే), 1-30 చదలవాడ సత్యనారాయణ వయొలిన్ 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

3-30 లలితసంగీతం: కౌతాప్రియం వద 3-45 ఉన్నత పాఠశాలలకు (హైద్రాబాద్ నుండి రిలే), 4-15 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 రేడియో వార్తావాహిని (హైద్రాబాద్ నుండి రిలే), 7-40 లలిత సంగీతం: ఎస్.ఎస్, రాజరత్నం 8-00 మద్రాస్ బి వరె 8-30 లయ విన్యాసం 9-00 ఆం-వా. 9-15 లలిత సంగీతం: ఎస్. ఎస్. రాజరత్నం 9-30 (ఢిల్లీ నుండి రిలే) 9-50 చదలవాడ సత్యనారాయణ; వయొలిన్ 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

గద్వాల గజదొంగల పట్టుబడి!

(నూ. వి.)

గద్వాల నవం 14

గద్వాల తాలూకా ఉప్పేరు గ్రామానికి చెందినకొందరు ప్రసిద్ధులయిన దొంగలలో నర్సిరెడ్డి లెంకాయల రెడ్డి హనుమంతు అనువారు యిద్దరు 11వ తేదీరాత్రి ఉప్పేరులో మహబూబునగరం యస్. పి. శాఖాసిబ్బంది చేత పట్టుబడి కొనిపోబడినారు. ఇపుడు రాయచూరు తాలూకాకు చెందిన గాజర్‌హాల్ అను గ్రామంలోనుమారు ఒకటిన్నర సంవత్సరంక్రితం పెద్దదోపిడీలు చేసినట్లు తెలియుచున్నది. సుప్రీంకోర్టువారి శిక్షకులోనయి వీరు ఒకటిన్నర సంవత్సరమునుండి పోలీసులకు చిక్కకుండా పరారీలో వున్నట్లు తెలియుచున్నది. పైగా జర్‌హాల్ దోపిడీ కేసుతో సంబంధంకలిగి వీరిజట్టులోనే వుండే ఇంకా ముగ్గురు గజదొంగలు యింకా పరారీలోనే వున్నారని తెలియుచున్నది.

ఇంకా పట్టుపడవలసిన ముగ్గురి అన్వేషణ తీవ్రంగా సాగుచున్నది.

గద్వాల, అలంపూరు తాలూకాల హరిజనులమహాసభ

గద్వాల అలంపూరు తాలూకాల హరిజన మహాసభ వచ్చేజనవరి 15వ తేదీన గద్వాలలో శ్రీ కృష్ణ రాం భూపాల్ (గద్వాల పంచాయతీ సమితి అధ్యక్షులు) గారి అధ్యక్షతన జరుపుటకు నిశ్చయింపబడినది- ఈ మహాసభకు ఆంధ్రప్రదేశ్ మంత్రులు కూడా ఆహ్వానింపబడుదురు- స్థానిక శాసనసభ్యులు శ్రీ డి- కె-సత్యారెడ్డి మానవపాడు పంచాయతి అధ్యక్షులగు శ్రీ టి- చంద్రశేఖరరెడ్డి తదితర ప్రముఖులు పాల్గొందురు- ఈ మహాసభలో పై ఉభయ తాలూకాల హరిజనులకు సంబంధించిన ఇండ్ల వసతులు లావుణి భూములు విద్యా సౌకర్యములు మొదలగు అనేక ముఖ్య సమస్యలను గురించి చర్చింపబడును-

అమెరికా కొత్త ప్రెసిడెంటు ఎన్నిక

అధికార పూర్వకంగా డిసెంబరు 19 వ తేదీని

వాషింగ్‌టన్, నవం 14

డిసెంబర్ 19 వ తేదీని ఎలక్టోరల్ కాలేజి అధికార పూర్వకంగా నూతన అమెరికా ప్రెసిడెంటును ఎన్నిక చేస్తుంది. అంటే ప్రజల వోట్లను అధికారపూర్వకంగా ఆరోజు ప్రెసిడెంటు అభ్యర్థులకు బదలాయించటం జరుగుతుంది.

ప్రజల వోట్లతో సరాసరి ఎన్నికగాని ఎలక్ట్రిక్ ఫెడరల్ అధికారులు ప్రెసిడెంటు, వైస్ ప్రెసిడెంటు మాత్రమే

587 మంది సభ్యులు గలిగిన ఎలక్టరల్ కాలేజీ ఈ అధికారులను ఎన్నుకొంటుంది. ఎన్నికలరోజున తుపడాది నవంబరు 8 వ తేదీని ప్రతి రాష్ట్రము అమెరికా సెనేట్, ప్రతినిధులసభలలో తనకు కేటాయించినవారికి సమానమైన సంఖ్యలో ఎలక్టర్లను ఎన్నిక చేసింది. ఏ రాజకీయ పక్షానికయితే ఎక్కువ వోట్లు వస్తవో ఆ పార్టీ అభ్యర్థులు ఎలక్టోరల్ కాలేజీ సభ్యులౌతారు.

డిసెంబరు 19 వ తేదీని, ఇలాఎన్నికయినవారందరూ తమ రాష్ట్ర రాజధానిలో సమావేశమయి, రాజ్యాంగ చట్టరీత్యా కాక సంప్రదాయ రీత్యా వారి రాజకీయపక్ష అభ్యర్థిని లాంఛనప్రాయంగా ఎన్నుకుంటారు.

ఈ వోట్లను వాషింగ్టన్‌లోని అమెరికా సెనేట్ ప్రెసిడెంటు (వైస్ ప్రెసిడెంట్ రిచర్డు ఎమ్. నిక్సన్)కు పంపిస్తారు.

1961 జనవరి 6 వ తేదీని సెనేట్, ప్రతినిధుల సభలు సమష్టిగా సమావేశమయి ఎలక్టోరల్ వోట్లను లెక్కిస్తవి. సరిగ్గా రెండు వారాల అనంతరము అమెరికా నూతన ప్రెసిడెంటు పదవీ స్వీకారం చేస్తారు.

వాదోపవాదాలకు గురి అవుతున్న ఈ ఎలక్టోరల్ కాలేజీపద్ధతిని మార్చాలని గానీ, రద్దు చేయాలని గానీ 100 సార్లకు పైగా ప్రయత్నాలు జరిగినా మొదటినుంచి వస్తున్న ఈ ఆచారము ఇంకా కొనసాగుతూనే ఉన్నది.

సమాజాభివృద్ధి బ్లాకులు

మత్స్య పారిశ్రామిక కార్యక్రమం

న్యూఢిల్లీ, నవంబరు 14

సమాజాభివృద్ధిబ్లాకుప్రాంతాలలో మత్స్య పారిశ్రామిక కార్యక్రమాన్ని ప్రోత్సహించేందుకు చేపలు పట్టడం ప్రధాన వృత్తిగాగల తీర ప్రాంతాల బ్లాకులలో వలు సంవర్ధక విస్తరణోద్యోగికి తోడు మత్స్య పారిశ్రామిక విస్తరణోద్యోగిని కూడా నియమించాలని నిర్ణయించబడింది.

చిన్న చెరువులలోనూ, పంట కాలువలలోనూ మత్స్య పారిశ్రామిక హక్కులను పంచాయతీలకు అప్పగిస్తున్నారు.

కాంగ్రెసు వాదులు స్పర్ధలు మానాలి

ఐక్యంగా వ్యవహరించాలని ప్రధాని నెహ్రూ సలహా

కొత్తఢిల్లీ. నవం 13

విశాల దృష్టితో కాంగ్రెసువాదులు వ్యవహరించాలని ఐక్యాన్ని ప్రదర్శించాలని ప్రధాని నెహ్రూ నేడు కాంగ్రెస్ పార్లమెంటరీ సమావేశములో సలహా ఇచ్చారని తెలుస్తున్నది.

కాంగ్రెసు వాదులలో గ్రూపు తత్వము తదితర సంకుచితమైన ప్రాంతీయతపై ఘర్షణలు, స్పర్ధలు చెలరేగుతుండటాన్ని ప్రస్తావిస్తూ తమ విచారాన్ని వ్యక్తము చేశారు; ఐక్యంగా సంఘటితముగా వ్యవహరించాలని ప్రధాని నెహ్రూ సలహా ఇచ్చారు. కాంగ్రెసుకుసంబంధించినవ్యక్తులయితేనేం లేక పక్షికులయితేనేం కాంగ్రెసులోని ఇబ్బందులు, విభేదాలు పూర్తి దేశానికి సంబంధించినట్టు చిత్రించడం, కాంగ్రెస్ సంస్థ విచ్ఛిన్నమవుతున్నట్టు వర్ణించడము జరుగుతున్నదని కాంగ్రెసు వాదులు ఐక్యముగా పనిచేసి కులం, భాష తదితర వివాదాల వెనక్కునెట్టి వేయాలని అట్టి అభిప్రాయాల దరిచేర నివ్వరాదని అన్నారు. పార్లమెంటు శీతకాల సమావేశంలో పెక్కుసమస్యలు చర్చకు రాగలవని కాంగ్రెసు వాదులు వానిపై చర్చించేప్పుడు చాలా జాగ్రత్తగా మాట్లాడాలని ఉద్బోధించారు లోనూ కాదద్దని ప్రధాని నెహ్రూ సలహా ఇచ్చారు.

మజ్లిస్ మత విద్వేష ప్రచారం

అరికట్టబడాలని అంబర్‌పేట, కాచిగూడా మండల కాంగ్రెసు అభిప్రాయం

హైద్రాబాద్, నవం 14

ఇత్తెహాదుల్ ముస్లిమీన్ ద్వారా సాగింపబడుతున్న మత విద్వేషప్రచారము అరికట్టబడాలని మొన్న నగర కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ బి. రాం దేవ్ అధ్యక్షతన జరిగిన అంబరుపేట, కాచిగూడా మండల కాంగ్రెసు వర్కర్ల సమావేశములో అభిప్రాయం వెల్లడించబడింది.

ముస్లింలు అధికముగా ఉన్న ప్రాంతాల్లో యీ మత విద్వేష వ్యతిరేక ప్రచారము సాగించబడాలనికూడా భావించారు. మజ్లిస్ మార్గాన్ని అనుసరిస్తే కలిగే కష్టనష్టాలను స్థానిక ముస్లింలకు తెలియ జెప్పాలని వీరు తెలియ జరిచారు.

శ్రీయుతులు ప్రేంరాజ్ యాదవ్ మంసుర్లీస్, భాజాసర్దార్‌ల్లాఖాన్, సర్సింగ్ ప్రసాద్ జైస్వాల్ తదితరులుకూడా యీఅభిప్రాయాన్ని వెలిబుచ్చుతూ ప్రసంగించారు.

ఈ రెండు మండలులలో ఏర్పడిన సమస్యలను శ్రీఅనంతరాంరెడ్డి ప్రస్తావించారు.

అంబర్‌పేట సెంధీశాంపొండు తొలగించాలని కూడా తలపోయబడింది.

గత మూడేళ్ళుగా ఆనియోజక వర్గాల శాసనసభ్యులు తమ నియోజక వర్గములో పర్యటించలేదని పేర్కొంటూ వారు ప్రజలను కలిసి పర్యటించాలని కోరబడింది.

సీతారాంబాగ్ దేవాలయ నిర్వహణ

రాష్ట్ర హైకోర్టు ఆదేశాలు

హైద్రాబాదు, నవం 14

సీతారాంబాగ్ దేవాలయ నిర్వహణస్థాయిని అభివృద్ధిపరచడానికి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు వారు కొన్ని ఆదేశాల నిచ్చారు.

ఈ దేవాలయ నిర్వహణ వ్యవహారం కోర్టుకెక్కిన విషయం పాఠకులెరిగినదే.

దేవాలయం ట్రస్టీ, ఆయనతండ్రి, ఆయన ప్రతినిధులు దేవాలయ దైనందిన నిర్వహణలో ఎండోమెంట్లశాఖ డైరెక్టరుతో జోక్యం కలిగించుకోవద్దని హైకోర్టు ఆదేశిస్తూ ఇంజక్షన్ ఉత్తర్వుజారీచేసింది. ట్రస్టీ రు. 70వేలు సెక్యూరిటీ ఇవ్వాలని కూడా ఆదేశించబడింది.

1960 ఆగస్టు నుండి అమలించిన ఈ దేవాలయం ఆదాయాలన్నీ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా హైద్రాబాద్ శాఖలో డిపాజిటు చేయాల్సిందిగా దేవాలయం నిమిత్తం ఏర్పాటయిన రిసీవర్ శ్రీ అనంతప్రసాద్ గనేరివాల్ కోరబడినారు. ప్రతి మూడు నెలల కొకసారి అకౌంట్లను హైకోర్టుకు, ఎండోమెంట్ల డైరెక్టరుకు అందజేయాలి డిసెంబరు (1960)నుండి దేవాలయ నిర్వహణకయి రు. 2000 ప్రతినెలా డైరెక్టరుకు ఇవ్వాలని కూడా తెలుపబడింది.

ఆంధ్ర ప్రదేశ్‌లో:

పంచాయతీ రాజ్య ప్రథమ వార్షికోత్సవాలు

పెగ్గెర్ల (తా॥ మెట్టుపల్లి)

పెగ్గెర్ల మరియు ఊటుపల్లి గ్రామములలో వీధులు విశాలముచేసి శ్రమదానముచే ప్రక్కకాలువలు త్రవ్వి మొరముతో రోడ్లు పోసినారు మంచినీటి బావిని కూడ శ్రమదానముతోడనే త్రవ్వినారు.

శ్రీ రాజారాం (జిల్లా పరిషత్తు ప్రతినిధి)చే పాఠశాల భవన పునాదులు త్రవ్వడము ప్రారంభించినారు. తరువాత గ్రామములో తిరిగి అన్నిటికంటె పరిశుభ్ర గృహమును ఎన్నిక చేసినారు. 10 గం॥ జిల్లా పరిషత్తు కార్యదర్శి శ్రీ తేజి నారాయణ గారు యీ గ్రామమునకువచ్చి పరిశుభ్ర గృహమును మరియు గ్రామస్థులు శ్రమదానముచే కేసిన పనులు చూచి చాలసంతోషించినారు పంచాయతీచే ఏర్పాటు చేయబడిన బహుమతులను పంచినారు.

ఆమనగల్లు

మహబూబ్‌నగర్ జిల్లా ఆమనగల్లు జిల్లాకు కేంద్ర స్థానమైన ఆమనగల్లు గ్రామములో 1 వ నవంబర్ పంచాయతీరాజ్య ప్రథమ వార్షికోత్సవాలు గ్రామపంచాయతీఆధ్వర్యములో జరుపబడ్డాయి. నిర్మాణమును, శ్రమదాన రూపంగా ప్రారంభించారు. ఒక గంటకాలం పనిచేశారు. మరియు విద్యార్థులు, యువకులు ఆటల పోటీలలో పాల్గొని దిగ్విజయం పొందారు.

సాయంత్రము 5 గంటలకు శ్రీ ఏలే వాసుదేవు (సర్‌పంచ్) స్థానిక పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఒక బహిరంగసభ ఏర్పాటు చేయబడ్డది.

జగదేవపురము

(తా॥ గజవెల్లి జిల్లా మెదకు)

ఉదయము ప్రభాతఫేరి తరువాత పాఠశాలవద్ద జండావందనము జరిగినది. పంచాయతీ ఆఫీసులో పురప్రముఖుల సమావేశము జరిగి పలువురి ఉపన్యాసములు, పిల్లలకు మిఠాయి పంపకము, సభికులకు తేనీటి విందు జరుపబడినది. మరియు 22 మంది బీద స్త్రీలకు పంచాయతీచే వస్త్రదానము చేయబడినది. స్థానిక పాఠశాల భవన నిర్మాణమునకు సర్‌పంచ్‌గారు పురజనులతోసహా ప్రారంభోత్సవము జరిపి కొంత తడవు శ్రమదానపూర్వకముగా పునాదులు తీయబడినవి. తదుపరి డిప్యూటీ కలెక్టరు (డివిజన్ సిద్దిపేట్) వెలరోజులక్రిందట పర్యటన సమయములో ఒక బీద హరిజనునికి గృహనిర్మాణము, గోడలు ప్రజలు శ్రమదాన పూర్వకముగా నిర్మించిన యెడల పైకప్పు గురించి ప్రభుత్వము నుండి ధనము ఇప్పించుతామని వాగ్దానము చేసినందున దార ఆగయ్య అను హరిజనునికి శ్రమదాన పూర్వకముగా పైనిర్మాణమునకు ప్రారంభోత్సవము చేయబడినది.

రాజాపేట (తా॥ భువనగిరి)

గ్రామములో పలుకోట్ల జండా వందన కార్యక్రమములో పాల్గొని 8గంటలకు గ్రామపంచాయతీ కార్యాలయావరణలో శ్రీ టి.ఆర్. సత్యనారాయణసింగ్ గారు అధ్యక్షులు మరియు 8-20 నిముషాలకు పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయులు శ్రీ మహమ్మదుజాన్ గారలు జాతీయ జండాను ఎగురవేసిరి గ్రామ పంచాయతీవారు చేనేత సహకార సంఘం వ్యవసాయ పరపతి సంఘముల వారి సహాయముతో పిల్లలకు మిఠాయి పంచబడినది. పైసందర్భములో శ్రీ ప్రధానోపాధ్యాయులు పంచాయతీ రాజ్యావశ్యకత దాని విశిష్టతలను గూర్చి ఉపన్యసించిరి. రాజాపేటలో నూతనముగా నిర్మింపబడిన పాఠశాల భవనమున ఈ రోజుననే ప్రవేశము యథావిధిగా నొనర్చిరి. ఉదయము వివిధ క్రీడాపోటీలు ఏర్పాటు చేయబడినవి. గ్రామస్థులు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పలు రకముల ఆటలలో ఉత్సాహముతో పాల్గొనిరి.

మధ్యాహ్నము నుండి సాయంకాలమువరకు ఉపాధ్యాయులు విద్యార్థులు, గ్రామపంచాయతీవారు, యువక బృందము వారి సహాయముతో సాంఘిక సేవా కార్యక్రమం నెరవేర్చిరి. సాయంకాలము 6 గంటలకు పాఠశాల ఆవరణలో సమష్టి ఆల్పాహార విందు గావించబడినది.

రాత్రి 9 గంటలకు చిత్రవేషములు బుర్రకథ, పాటలు మొదలగు వినోద కాలక్షేపానంతరము విశేషలకుగ్రామ పంచాయతీ అధ్యక్షులు శ్రీ టి సత్యనారాయణసింగ్ గారిచే బహుమతి ప్రదానము గావించబడినది. ప్రధానోపాధ్యాయులవారు గ్రామ పంచాయతీ, చేనేత సహకార సంఘము వ్యవసాయ పరపతి సంఘము వారల ఉదార ఆర్థిక సహాయమునకు ప్రోత్సాహమునకు గ్రామ యువజన సంఘం వారి శ్రమదాన కృషి, స్కౌటు క్రమశిక్షణ సహకారములతో కార్యక్రమములను దిగ్విజయము గావించిన వారందరికి కృతజ్ఞతాభివందనములను తెలుపుచు సభ ముగించిరి

ఉడిత్యాల (మహబూబ్‌నగరం)

గ్రామ ప్రజలు మరియు విద్యార్థులచే ప్రభాతఫేరి జరుపబడినది తరువాత పిల్లలకు మిఠాయి పంచబడినది. 60 మంది పురుషులు మరియు 30 మంది స్త్రీలు కలసి శ్రమదాన రూపములో ఒక రోడ్డు నిర్మాణము జరిగెను. తరువాత సాయంత్రము యువకులు మరియు విద్యార్థుల మధ్య ఆటల పోటీలు జరుపబడినవి డాక్టరు వరవర నర్సింగరావు బి.ఏ.ఎం.డి.గారి అధ్యక్షతన బహిరంగ సభ జరిగెను. సభలో పురప్రముఖులు, ఉపాధ్యాయులు మరియు స్థానిక గ్రామసేవకుడు ఉపన్యసించిరి. వినోద కార్యక్రమము జరుపబడెను. తర్వాత అధ్యక్షులు పోటీలలో నెగ్గిన వారికి బహుమతి ప్రదానము గావించిరి. తరువాత జాతీయ గీతాలాపన మంగళహారతితో నాటి కార్యక్రమము ముగిసెను.

దాచవరం (రామన్నపేట)

గ్రామ పంచాయతీ ప్రముఖులు ఉత్సవ కమిటీవారు శ్రమదాన నిమిత్తమై పురప్రజలను కోరగా విద్యార్థులు, బాలురు, యువకులు, వృద్ధులు, విచక్షణ లేకుండా తండోపతండములుగా సుమారు 80 బండ్లు, 50 గడ్డపారలు, 75 పారలు, 400 తట్టలు వగైరా పరికరములతో మొత్తం 600 మంది అమితానందముతో 7-30 గంటలకు ఊరు వెలుపలినుండి 4 ఫర్లాంగుల దూరము త్రోవను బాగుచేసినారు.

స్థానిక పాఠశాల విద్యార్థులకు పలురకముల ఆటల పోటీలు సాయంత్రము 6 గంటలవరకు జరుపబడినవి.

రాత్రి బహిరంగసభ శ్రీ ఎ. సత్యనారాయణరావుగారి (వకీలు భువనగిరి) అధ్యక్షతన ప్రారంభించబడినది. స్థానిక ఉపాధ్యాయులు శ్రీ యం. బాలకిష్టారెడ్డిగారు శ్రీ ఎం. రాములు గార్లు వైజ్ఞానిక ప్రదర్శనలు ఏర్పాటు చేసిరి. శ్రీ జి. పిచ్చిరెడ్డి, శ్రీ మంజూరు అహమ్మదుగార్లు ఉపన్యసించిరి.

బూర్గుపల్లి

జడ్‌చర్ల సమితి-బూర్గుపల్లి గ్రామములో 1వ నవంబరు నాడు పంచాయత్ రాజ్య వార్షికోత్సవ సందర్భములో శ్రీ వెంకట్రాము (గ్రామపంచాయతీ సర్పంచ్) ఆధ్వర్యములో గ్రామ పారిశుద్ధ్యము, మంచినీటిబావి త్రవ్వటము, పాఠశాల భవన ప్రారంభోత్సవము మొదలగు ప్రజాసంక్షేమ కార్యక్రమాలు జరిగెను.

యీ కార్యక్రమాలను జిల్లా కలక్టర్ షెయిర్మన్ జిల్లా పరిషత్తు తదితర జిల్లాఅధికారులు దర్శించి గ్రామస్థుల స్వయం సేవాభావాన్ని శ్లాఘించిరి. సాయంత్రము బహిరంగసభ జరిగెను. దానిలో బూర్గుపల్లి, నాగసాల్, కిష్టగపల్లి గ్రామాల నుండి 800 మంది ప్రజలు పాల్గొనిరి. శ్రీ కొత్త కేశవులు (సమితి అధ్యక్షుడు) జిల్లా ఉద్యోగులు పంచాయతీ రాజ్య ప్రాముఖ్యమునుగూర్చి ఉపన్యసించిరి.

ఈ కార్యక్రమములో ఉత్సాహముతో పాల్గొన్నవారు. శ్రీ కిషన్ రావు, శ్రీ జింగిరెడ్డి, శ్రీ రాంరెడ్డి, శ్రీ రంగారెడ్డి, శ్రీ యిందర్ సేన్ రెడ్డి, శ్రీ రాములు, శ్రీ లక్ష్మయ్య గార్లు. పాఠశాల బాలురకు మరియు యువకులకుబహుమానములివ్వబడెను

అవుడం

పంచాయతీ రాజ్య ప్రథమ వార్షికోత్సవాలు గ్రామ పంచాయతీ అవుడంలో అతి విజయవంతంగా జరుపబడినవి. గ్రామ పౌరులు ప్రజాస్వామ్య అధికార వికేంద్రీకరణ తరువాత తమ బాధ్యతలను గుర్తెరిగి దేశ సౌభాగ్యమునకై సర్వవిధముల తోడ్పడుటకుగాను విరాళములేగాక భూదానమును చేసిరి. శ్రీ టీకందాసు గంగారం పాఠశాల విషయం శ్రీ కె. రాజేశ్వర్ రావు ఉపాధ్యాయిని వసతి గృహమునకై శ్రీ కె. రాంరెడ్డి పాఠశాల గ్రామమునకై భవన నిర్మాణములకై భూదానములు యిచ్చిరి. ఇట్టి ఉత్సవ సందర్భమున గ్రామపౌరులు మరియు గ్రామ ఉద్యోగులు, ఉపాధ్యాయులు శ్రమదాన పూర్వకముగా త్రోవలు బాగుచేసిరి. మరియు పేద విద్యార్థులకు పుస్తకములు పంచబడినవి ——

పశుగుల అంగడి

పరులాబాదు, నవంబర్ 14

పశువుల అంగడికి జిల్లా పరిషత్ అధ్యక్షుల అధ్యక్షతన, కలక్టర్ గారిచే ప్రారంభోత్సవము జరుపనయినది. కావున పశువులను అమ్మకమునకు తెచ్చు పొరుగు గ్రామస్థులకు గడ్డి,నీటి సౌకర్యములు యేర్పాటుచేయబడును.

సోమవారము యేదులాబాద్ అంగడి, మంగళవారం కొండమణుగు అంగడి బుధవారము యాదగిరిగుట్ట, శుక్రవారము బార్సింగి.

ప్రపంచంలో ఆసియా, ఆఫ్రికాల పాత్ర

నెహ్రూ, యునుల ప్రస్తావన

న్యూఢిల్లీ, నవంబర్ 14

ప్రపంచ వ్యవహారాల్లో ఆసియా, ఆఫ్రికాలు ప్రధాన పాత్ర వహించడం తప్పనిసరి అని బర్మాప్రధాని యును భారత ప్రధాని శ్రీ నెహ్రూలు రాష్ట్రపతి భవనములో గతరాత్రి జరిగిన విందు సందర్భముగా ప్రసంగిస్తూ అన్నారు. ఈ సన్మానపు విందుకు 34 గురు ప్రముఖులు హాజరయ్యారు

16 వ సంయుక్త వారము

అశ్వరాజ్ వారి

దీపావళి

(నరకాసుర కథ)

తా॥ ఎన్. టి. రామారావు,

సావిత్రి, ఎస్. వి. రంగారావు.

సూర్‌మహల్ రీగల్

అంబర్‌పేట హైద్రాబాద్

3 వ వారము

జి. ఆర్. టాకీస్ హన్మకొండ

2వ వారము

తీరందాజ్ భారత్

కరీంనగర్. మహబూబ్‌నగర్.

ఆటలు: 6-00, 9-30.

తర్వాత చిత్రం:

ప్రభాత్ కృష్ణా

నిజామాబాద్ సూర్యాపేట

ప్రెంటాకీస్: నల్లగొండ

(Nima) —పూర్ణా విడుదల.

4వ సంయుక్త వారము

నటరాజ ప్రొడక్షన్స్

కాలాఆజ్ఞ

అశోక్‌కుమార్, శ్యామ, జానీ వాకర్

కృష్ణా లిబర్టీ

హైద్రాబాదు హైద్రాబాదు

నేడు 2 ఆటలు: 6-30, 9-30.

హెచ్చు తరగతులకు అడ్వాన్సు బుకింగ్.

శ్రీ సినీ కార్పొరేషన్ విడుదల.

(Trupix)

8 వ సంయుక్త వారము

అశోక్ పిక్చర్స్ కల్పన

అశోక్‌కుమార్, పద్మిని, రాగిణి.

రాయల్

హైద్రాబాద్.

నేడు 3 ఆటలు: 8-00, 6-15, 9-30

అలంకార్

సికింద్రాబాద్.

నేడు 2 ఆటలు: 6-15, 9-30.

హెచ్చు తరగతులకు అడ్వాన్సు బుకింగ్.

జగన్ పిక్చర్స్ విడుదల.

Trupix.

నేటి రాత్రి

జి. వి. ఎస్. ప్రొడక్షన్స్

భక్త

రఘునాథ్

(తెలుగు)

తా॥ జమున, సూర్యకాంతం, కాంతారావు వాగయ్య, రేలంగి మరియు ఎన్. టి రామారావు, గుమ్మడి.

కమల్- హైద్రాబాదు

ఆటలు: 2-30, 6-0 మరియు 9-30,

చిత్రా- సికింద్రాబాదు

నేడు 2 ఆటలు: 6-0 మరియు 9-30

మరియు లక్ష్మి- వరంగల్

హెచ్చు తరగతులకు అడ్వాన్సు బుకింగ్.

మహాలక్ష్మి పిక్చర్స్ విడుదల.

(Trupix)

చౌక ఆహార ప్యాకెట్లు

ప్రయాణీకుల సౌకర్యార్థము సెంట్రల్ రైల్వేలోని దిగువ స్టేషనులయందు చౌక ధరలకు శాకాహార మరియు మాంసాహారపు ప్యాకెట్లు అమ్మబడును.

అమ్మ, ఔరంగాబాద్, జల్గావ్, భూసావల్, థోండ్, డోర్నకల్, హట్గు, ఇటార్సి, జాల్నా, జబల్‌పూర్, కట్ని, కాజీపేట్, కుర్దువాడి, మన్మాడ్, నాసిక్ రోడ్, నాగపూర్, పూర్ణా, చాందా, సికింద్రాబాద్, షాబాద్, షోలాపూర్, వాడి, వార్ధా, ఝాన్సీ, మథుర జంక్షన్, ఇగత్‌పురి మరియు పూనా.

శాకాహారములో కలిగియున్న ప్యాకెట్లు సాంబర్ బాత్ లేక పెరుగుబాత్ లేక రైస్ మరియు బజ్జీ. లేక పూరి మరియు బజ్జీ మరియు మాంసాహారములో మటన్ బిర్యాని లేక మటన్ మరియు చపాతీ ప్యాకెట్లు గలవు. శాకాహారపు ప్యాకెట్లు ప్రతిది 25 నయా పైసలకు మరియు మాంసాహారపు ప్యాకెట్లు ప్రతిది 37 న. పై. దొరుకును. వివిధ ప్రాంతములలో ప్రఖ్యాతిగల ఆహార పదార్థములు ఆయా ప్రాంతములలో అమ్మకమునకు గలవు.

సెంట్రల్ రైల్వే.

ఈ గుర్తు మాత్రమే నిజము

మాత్రే పెన్ అండ్ ప్లాస్టిక్ ఇండస్ట్రీస్ ప్రయివేట్ లిమిటెడ్ బొంబాయి వారు అసలు "రైటర్" పెన్నులు, "రైటర్" పాకెట్ తయారు చేయువారు. వీరి ప్రసిద్ధిని న్యాయరహితమైన చాలా నకిలీ పెన్నులు మార్కెటు నందు అమ్మబడు చున్నవి. కాబట్టి ఉత్పాదకులు వారి సరియైనదగు చర్యను తీసికొనుచున్నారు. మీరు అసలు నిజమైన "రైటర్" పెన్నులు కొనుచున్నారని తెలిసి కొనుటకు ఈ గుర్తు ప్రతి నిజమైన "మాత్రే రైటర్" పెన్నుల మీద కన్పించును.



ఈ గుర్తుగల "మాత్రే" "రైటర్" పెన్నులు కొనవలసినది — తప్పనిసరి వెలలో పోటీపడు నుగుణములుగల పెన్ను ఇది ఒక్కటి.

MHATRE WRITER

తయారు చేయువారు: మాత్రే పెన్ అండ్ ప్లాస్టిక్ ఇండస్ట్రీస్ ప్రయివేట్ లిమిటెడ్ బొంబాయి.

ప్రసిద్ధమైన ప్లాస్టిక్ పెన్నులు మాత్రమే తయారు చేయుచున్నారు.

ఏజంటు: హైదరాబాదు: బ్లాక్ ఫ్రయర్స్ అండ్ డిపార్ట్, పోస్టు బాక్సు నెం. 2421 బొంబాయి - 2

వాణిజ్య వ్యాపారాలు

మెసర్స్ కల్వసూర్యనారాయణ
మర్చంట్ అండ్ కమీషన్ ఏజంట్
ఉస్మాన్‌గంజ్-హైదరాబాదు
ఫోన్ నెం. 4412

హైదరాబాద్, నవంబర్ 14
(క్వింటల్ ధరలు)

	రు. న.	రు.న.
నానకరాంలు	54-40	62-50
గర్కలు	42-80	47-80
పాలకుర్లు	57-20	61-10
24 నంబర్లు	65-20	67-90
బంగారుతీగెలు	60-70	66-10
గుజ్జలు	61-70	68-50
గొట్టెబియ్యం	45-50	
కుసుమబియ్యం	58-90	60-70
దొడ్డు బియ్యం	50-10	56-10
నెంబర్లు కొ॥	52-80	60-75
సాంబర్లు		
కొత్తసాంబర్లు	64-80	74-10
నూకలు	32-00	44-60
వరంగల్ సాం॥ పా॥		
జన్నిగోధుమలు	67-00	68-00
కుస్మలు		
కందులుపెద్దవి కొ॥	44-25	47-50
కందులు చిన్నవి కొ॥	38-50	42-25
మినుములు	40-00	46-00
పెసగలు	45-00	46-00
తెల్లం	30-00	42-00
పెసళ్ళు కొ॥		
తెల్లశెనగలు	51-58	53-00
వచ్చ శెనగలు	86-00	86-25
మిరపకాయలు	180-00	220-00
పసుపు	100-00	104-00
ఉల్లిగడ్డ కొ॥	18-00	26-00
చింతపండు కొ॥	45-00	95-00
నల్ల పులువలు	87-00	88-00
తెల్లపువ్వులు	95-00	120-00
నద్దలు	40-00	42-00
పెద్ద కందిపప్పు	67-00	69-66
చిన్న కందిపప్పు	55-00	
పెసగపప్పు	55-37	56-25
పెసరపప్పు	58-00	60-75
మినుపపప్పు	62-50	64-30
అముదాలు	68-50	64-00
లంకపిండి	41-00	42-87
కలాతిగాయ చి॥	70-00	75-00
యెర్రనువ్వులు	100-00	101-00
యెర్ర బొబ్బర్లు		
పల్కునూనె	186-25	
పత్తిగింజలుచిన్నవి దొ॥	38-42	38-00
శరృతి గోధుమలు	66-00	70-00
యెర్రి గోధుమలు	52-00	56-00
ధనియాలు	115-00	117-50
అల్లం	50-00	55-00
తెల్లిగడ్డ	25-00	55-00

ఈ ప్రకారము యీరోజు అయిన ధరలు వ్రాయించాము. గిట్టినవరుకులు పంపవచ్చును; తెప్పించుకో వచ్చును.

న్యూయార్కు ప్రత్తి

న్యూయార్కునవంబరు 14

ప్రారంభం	81—85
ముగింపు	81—

వెండి, బంగారు

సముద్రాల రాఘవులు గారి
చంద్రయ్య దుకాణం
సిద్దంబర్ బజారు, ఫోన్ నెం. 4890

హైదరాబాద్, నవంబర్ 14

బంగారం	184.12
ఆశోక్ ఫిస్	185.00
నవరన్	89.00
వెండి 100 తు॥	226.00
చిల్లర	2.28

17-11-1960 గురువారము విడుదల

అంజలీ చిత్రాస్:

కల్యాణి (తెలుగు)

తా: అంజలి, ఇ. వి. సరోజ, టి. ఆర్. మహాలింగం. ఎమ్. ఆర్. రాధ.

సాగర్- హైద్రాబాదు
మరియు మార్కండేయ- వరంగల్
భారత్- కరీంనగర్

(Trupix) —ఈస్టుఇండియా విడుదల.

10 వ సంయుక్త వారము!

శ్రీ విశ్వభారతీ "బర్సాత్ కిరాత్" ఫిల్మ్స్:

(హైద్రాబాద్ దృశ్యములు పంచరంగులలో తీయబడినవి.)

తా॥ మధుబాల, భారత్‌భూషణ్, కె. ఎన్. సింగ్.

అశోక్ హైదరాబాద్. మనోహర్ సికింద్రాబాద్.

నేడు 2 ఆటలు: 6-30, 9-30.

హెచ్చు తరగతులకు అడ్వాన్సు బుకింగ్

(Trupix) —విజయ విడుదల.

18-11-60 న మ్యాట్నీతో విడుదల!

సారథీ స్టూడియో వారి

కుంకుమ రేఖ

సావిత్రి, జగ్గయ్య, రేలంగి, జానయ్య, డైసీ యిరాని.

దర్శకత్వం: తాసీచాణక్య.

దీపక్ హైదరాబాద్ రాజేశ్వర్ సికింద్రాబాద్ శ్రీనివాస్ వరంగల్

(Nima) —నవయుగ.

Edited Printed and Published by N. Narotham Reddy M A. for the Golkonda Publication Ltd At the Golkonda Printing Press Hyderabad (A.P)

జగ్గయ్యపేటలో పంచాయతీ ఆఫీసర్ల సమావేశము

జగ్గయ్యపేట, నవం 14

ఈనెల 8, 9 తేదీలలో జగ్గయ్యపేట పంచాయతీ ఆఫీసులో కృష్ణా జిల్లా బెజవాడ డివిజను పంచాయతీ ఆఫీసర్ల సమావేశములు, కృష్ణాజిల్లా పంచాయతీ ఆఫీసర్ శ్రీ యన్ ఉపేంద్రరావు బి. ఎ. గారి అధ్యక్షతన జరిగినవి. ఇందు కృష్ణా జిల్లాలోని నలుగురు డివిజనల్ పంచాయతీ ఆఫీసర్లు మరియు విజయవాడ డివిజన్‌లోని ఎక్స్‌టెన్షన్, డిప్యూటీ పంచాయతీ ఆఫీసర్లు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లు పాల్గొనిరి. సమావేశములందు ముఖ్యముగా పంచాయతీ నిర్వహణ కార్యక్రమమును గురించి, అధికార బాధ్యతలను గూర్చియు పంచాయతీ పరిపాలనలోనున్న లోపభూయిష్ఠములయిన కొన్ని అసంగత కార్యములకు తగిన కట్టుదిట్టములను గురించి చర్చించిన పిదప అధ్యక్షులు శ్రీ ఉపేంద్రరావుగారు, అధికార నిర్వహణలలో అధికారుల అప్రమత్తతనువివులీకరించి పంచాయతీలను సక్రమ పరిపాలనమును, ప్రతిష్ఠావంతముగా చేయుటకు అనువయిన కొన్ని ముఖ్యసలహాలను ఉద్బోధించిరి. పంచాయతీ ఉద్యోగుల ధర్మమును అందలి విశిష్టతలను గూర్చి చెప్పుటయేగాక, పన్నుల వసూళ్ళు ఆఫీసురిశార్థుల సక్రమనిర్వహణమొదలగు వివిధ ముఖ్య విషయములపై చక్కటినలహాలను యిచ్చి పంచాయతీ సభలకు చక్కటి ఏర్పాటుచేసి జయప్రదమొనరించిన వారలకు అభినందనములను తెలుపుచూ, సభలను ముగించిరి.

ప్రభుత్వ విధానమునకు తెలంగాణ ఫారెస్టు కంట్రాక్టర్సు అసమ్మతి

కరీంనగర్, నవంబర్ 14.

ఈనెల 11వ తేదీన కరీంనగరులో శ్రీ మలహల్ రావుగారి అధ్యక్షతన తెలంగాణ కంట్రాక్టర్స్ (అనగా కరీంనగర్, వరంగల్, మంచిర్యాల, ఖమ్మం మెట్టు, పాల్వంచ, ఆదిలాబాదు, ఆసిఫాబాదు, రాజమండ్రి డివిజనుల) మరియు ఇతరులు సమావేశమై యీ సంవత్సరము 1961 బాబతు అడవి వేలము ప్రకటనలలో ప్రభుత్వ నిబంధనలలో, చివర పేర్కొన్న నూతన అంతలు విధించినందున అట్టి అంతలను ఉపసంహరించు కొనుటకుగాను ఏకగ్రీవముగా తీర్మానించి ఒక విజ్ఞప్తి కన్‌సర్‌వేటర్‌గారికి సమర్పించిరి. దానికై వారు ఏమి మార్పులు చేయుటకు అధికారములేదని తెలిపినందున, కంట్రాక్టర్లు వేలము ప్రకటన రూల్సు భరించదానివిగా యున్నవనుకొని వేలములో పాలుకొన జాలమని వేలం ఆఫీసరుకు తెలిపి అసమ్మతి పూర్వకముగా బయటకు వెళ్ళినారు.

తదుపరి యావన్మంది కంట్రాక్టర్స్ భవిష్యత్తు గురించి ఒక కమిటీని వివిధ డివిజనులనుండి (27) ప్రతినిధులను ఎన్నుకొనిరి. ఆ ప్రతినిధులు ఈ దిగువ ప్రకారం యీ దిగువ కమిటీని ఎన్నుకొనిరి:

శ్రీ ఎస్. వి. రాజరెడ్డిగారు మంచిర్యాల అధ్యక్షులు, శ్రీ మలహల్ రావుగారు జగిత్యాల ఉపాధ్యక్షులు, శ్రీ సదానంద్ సింగ్‌గారు వరంగల్ కార్యదర్శి, శ్రీ విఠల్ రావుగారు వరంగల్ సహాయ కార్యదర్శి, శ్రీ శ్రీనివాసరావుగారు మంచిర్యాల సహాయ కార్యదర్శి.

జగన్నాథపురం గ్రామంలో సహకార సప్తాహం

రేపాల, నవం 13

సహకార సప్తాహ సందర్భంలో ఈ నెల 10 వ తేదీన హుజూర్‌నగర్ తాలూకా జగన్నాథపురం గ్రామములో మహాసభ, నాటక ప్రదర్శనలు జరిగాయి. హైదరాబాద్ కేంద్ర సహకార సమితి మహాసభకు శ్రీ కోదాటి నారాయణరావు అధ్యక్షత వహించారు,

విజయవాడ సెంట్రల్ కోఆపరేటివ్ బ్యాంక్ ప్రసిడెంటు శ్రీ ఈడ్పు గంటి బాలవీర రాఘవయ్య సభను ప్రారంభించారు. శ్రీయుతులు డా॥ శర్మ, షేఖ్ ఇమాంసాహెబ్, కె. వి. ప్రసాద్, కొల్లుగోవయ్య చౌదరి, బి. పాపిరెడ్డి, నాగేశ్వరరావు, సన్యాసిరావులు సభలో సహకార ఉద్యమ ఆవశ్యకతను గూర్చి ప్రసంగించారు

మహాసభ తర్వాత రేపాల "గ్రామ వెలుగు నాట్యమండలి" వారు "తొలకరి నాటికనూ, సూర్యాపేట జనకళామండలివారు కొత్తగుడి నాటకాన్నీ ప్రదర్శించారు. రేపాల, నరసింహులగూడెం, జగన్నాథపురం, కలకోవ పరపతి సంఘాల తరపున జరిగిన ఈ కార్యక్రమానికి దాదాపు 7, 8 వేల మంది ప్రజలు వచ్చారు.

గ్రంథాలయ ప్రారంభోత్సవము

ఏదులాబాదు, నవంబరు 14

తే॥ 10 నవంబర్ సాయంత్రం శ్రీ కొత్తూరి సీతయ్య గుప్తగారిచే ప్రారంభోత్సవం జరుపబడెను. ఈ సందర్భమున శ్రీ టి. రామయ్య (బ్రాకుఉపాధ్యక్షులు) అధ్యక్షత వహించిరి. శ్రీ కాలేరు సుదర్శనం ఎమ్. సి. సి. శ్రీ భీమపతి శ్రీ టి. నారాయణ వ శ్రీ ఎమ్. నారసింహారెడ్డిగారలు పైఅతిథులను పుష్పమాలాంకృతులు గావించి ప్రజలకు పరిచయము జేసిరి.

మద్రాసు మ్యూజియం

మద్రాసు, నవం 14

మద్రాసు ప్రభుత్వ మ్యూజియంను జాతీయ మ్యూజియం స్థాయికి పెంచవలసిందిగా మ్యూజియంల కేంద్రసలహా సంఘానికి మ్యూజియం సూపరింటెండెంటు సిఫార్సుచేసినట్లు తెలుస్తున్నది.

అమూల్యమైన వైజ్ఞానిక సమాచారం

అమెరికా రాజా ఉపగ్రహం 8వ ఎక్స్‌ప్లోరర్ చే లభ్యం

వాషింగ్టన్, నవంబరు 14

అమెరికా ప్రయోగించిన రాజా ఉపగ్రహం ఎనిమిదవ ఎక్స్‌ప్లోరర్ అప్పుడే ప్రపంచంలోని అన్ని కేంద్రాలకు అపారశాస్త్ర సమాచారాన్ని అందజేసింది.

ఈ ఉపగ్రహాన్ని అయిదు రోజుల నాడు కేప్ కేనవరాల్ (ఫ్లారిడా) నుంచి ప్రయోగించిన దాదిగా 11 భూతల కేంద్రాలు 880 నిమిషాల పర్యంతం దీని నుండి శాస్త్ర సమాచారం అందుకునట్లు నేషనల్ ఏరోనాటిక్స్ అండ్ స్పేస్ అడ్మినిస్ట్రేషన్ (నాసా) మంగళవారం నాడు చేసిన ప్రకటనలో పేర్కొన్నది:

90 ఫౌనుల బరువుగల ఈ గుండ్రని ఉపగ్రహంలో ఎనిమిది శాస్త్ర పరికరాలు, అమర్చబడినవి. ఆయనావరణం (వాతావరణంలో రేడియో తరంగాలను భూమికి త్రిప్పి పంపే అనేక పొరలుగల విద్యుదీకరణపు అర) గురించిన సమాచారం సేకరించటానికి ఈ పరికరాలు ఉద్దేశించబడినవి. ఇంతవరకు తెలియని ప్రాంతాలను గురించిన విశేషాలు అర్థంచేసుకోటానికి తద్వారా సుదూర ప్రాంతాల మధ్య రేడియో కమ్యూనికేషన్లు ఏర్పాటు చేయడానికి ఈ పరిశీలన తోడ్పడగలదను కొంటున్నారు.

క్విటో (ఈక్వెడారి), పుమేరా (ఆస్ట్రేలియా) జోహాన్స్‌బర్గు (దక్షిణాఫ్రికా) లీమా (పెరూ), యాంటిగ్వా దీవం (బ్రిటిష్ వెస్టు ఇండిస్) శాంటియాగో (చిలి) యాంటిఫాగస్టా (చిలి) అమెరికా ఖండంలోని మరి నాలుగు కేంద్రాలు ఈ ఉపగ్రహం పంపే శాస్త్ర సమాచారాన్ని అందుకొంటున్నవి.

ఈ ఉపగ్రహం పంపిన సమాచారాన్ని వాషింగ్టన్ నగర సమీపాన ఉన్న నాసా శాలూకు గొడ్డార్డు అంతరిక్షయాన కేంద్రానికి తిరిగి ప్రసారం చేస్తున్నారు. అక్కడ ఈ సమాచారాన్ని పరిశీలించి వ్యాఖ్యానించటం జరుగుతుంది.

ఈ ఉపగ్రహంలోని శాస్త్ర పరికరాలు కచ్చితంగా పని చేస్తున్నదనీ, ఇవి పంపే రేడియో సాంకేతాలు స్పష్టంగా ఉంటున్నవనీ ఒక నాసా అధికారి చెప్పారు. ఈ ఉపగ్రహంలోని ఉష్ణోగ్రత- ఇందులోని యంత్రాలు బాగా పనిచేయటానికి అనుకూలమైనంతగా - 22 సెంటిగ్రేడు డిగ్రీలు ఉన్నదని ఆయన చెప్పారు.

మంగళవారం నాడు ఉదయం 8 గంటలవరకు ఈఉపగ్రహం 6 7 సార్లు భూ ప్రదక్షిణలు చేసింది. ఇది భూమికి దగ్గరగా వచ్చినప్పుడు 257.4 మైళ్ల ఎత్తున, దూరంగా వెళ్ళినప్పుడు 1428.4 మైళ్ళ ఎత్తున ప్రదక్షిణ చేస్తున్నది. ఇది పంపిన సమాచారాన్ని గురించి నిర్ణయించటం అప్పుడే సాధ్యపడదని నాసా చెప్పింది.

దొంతి గ్రామంలో అభివృద్ధి పనులు

దొంతి, నవం 14

పంచాయతీ రాజ్య ప్రథమ వార్షికోత్సవము నాడు ప్రభాతఫేరి గ్రామ ప్రజలు ఉపాధ్యాయులు విద్యార్థులు శ్రమదానము ద్వారా గ్రామ వాడలలోని రోడ్లు సమమట్టము చేయుట జరిగింది. దాదాపు 800 మంది శ్రమదానములో పాల్గొనిరి. గ్రామములో ముతరాసి వాడయందలి మంచినీటి బావి మరమ్మతు చేయుటకు పూనుకొనినైనది. గ్రామ వెలువలిశాల్వపైవంతెన నిర్మించుటకు, పాఠశాల భవనమునందు ఒకగది పొడిగించుటకు శ్రీయుతులు రామిరెడ్డి (ఎస్. ఇ. టి.) ప్రారంభోత్సవము జరిపిరి. మధ్యాహ్నము ఆటలపోటీలు జరుపబడినవి. పిదప బడిపిల్లలకు అల్పాహారవిందు జరిగినది.

సాయంత్రము పాఠశాలావరణములో స్థానిక పంచాయతీ అధ్యక్షులగు శ్రీ శంకరయ్య ఆధ్వర్యమున బహిరంగ సభ ఏర్పాటు చేయబడినది. ఈ సభలో శ్రీ పి. నారాయణరెడ్డి తదితర పెద్దలు ప్రసంగించారు. ఆర్. స్వామిదాసు (ప్రధానోపాధ్యాయులు) ప్రజాస్వామ్య వికేంద్రీకరణను గురించి మాట్లాడుచు, నిర్బంధ విద్యా విధానము, దాని అవసరము అందులకై ప్రజల సహకారము మొదలగు అంశములగూర్చి విపులముగా తెల్పారు. సర్ పంచాయతీ రాజ్య పాలనలో ప్రజల బాధ్యతల గూర్చి వివరముగా తెల్పుచు పంచాయతీ రాజ్య పాలనమే గ్రామాభివృద్ధికి ఏకైక మార్గమని నొక్కి వక్కాణించారు. తదుపరి యువజన సంఘ పక్షమునను, పాఠశాల పక్షమునను సాంస్కృతిక కార్యక్రమములు జరుపబడినవి. పీద విద్యార్థులకు, ఆటలపోటీలలో గెలుపొందిన విద్యార్థులకు శ్రీ రాజా వెంకటగోపాల్ రెడ్డి చిన్న కుమారుడు అమరేందర్ రెడ్డిచే బహుమతులిప్పింప బడినవి.

కేంద్ర పశ్చికు వర్కుస్ శాఖ నిర్మాణాలు

నాట్య రక్షణకు చర్యలు

క్రొత్త ఢిల్లీ, నవంబర్ 14

కేంద్ర పశ్చికు వర్కుస్ శాఖకు చెందిన 12 మంది ఆఫీసర్లపై స్టోర్సు శాలూకు లెక్కలు సరిగా వుంచనందుకూ నిర్ణీత ప్రమాణాలకు సరిగాలేని నిర్మాణాలను ఆమోదించినందుకూ చర్య తీసుకోబడింది. ఆశాఖశాలూకు అవినీతి నిర్మూలనశాఖ జరిపిన దర్యాప్తుల ఫలితంగా 1960 అక్టోబరు 1 టవ తేదీతో అంతమైన 8 మాసాలలోను పై ఉద్యోగులపై చర్య తీసుకోబడింది.

ఆ అవినీతి నిర్మూలనశాఖ కొనసాగుతున్న నిర్మాణాలుపరిశీలించడం, కేంద్ర పశ్చికు వర్కుస్‌శాఖ నిర్వహిస్తున్న కృషిని తనిఖీ చేయడం, నిర్మాణాలు లెక్కలనిర్వహణసరిగావున్నదీ లేనిదీకూడా తనిఖీ చేసి తీసుకోవలసిన చర్యలను సిఫార్సుచేస్తుంది.

1960 జూలైనుంచిసెప్టెంబరువరకు ఆశాఖకు 78 ఫిర్యాదులు వచ్చాయి. అంతక్రితం మూడునెలల కాలంలోను వచ్చిన 94 ఫిర్యాదుల విషయమై దర్యాప్తులు కొనసాగుతున్నాయి.

ఎనిమిదిమంది ఆఫీసర్ల వార్షిక ఇంక్రిమెంట్లు నిలుపుదేయబడ్డాయి. మరోఇద్దరు ఉద్యోగులపై చర్య తీసుకున్నారు. మరోఇద్దరిని హెచ్చరించి విడిచిపెట్టారు. అర్బరుఅసిస్టెంటు ఇంజినీర్లు, సెక్షను ఆఫీసర్లనూ దొంగ మస్తర్లు వేసినందుకూనస్పెండుచేశారు. కేంద్ర నిర్మాణాలు, గృహాలు, స్థానిక పరిపాలనా మంత్రిత్వశాఖ శాలూకు చీఫ్ టెక్నికల్ ఎగ్జామినరుకూడా ఆశాఖ శాలూకు పనులను స్వతంత్రంగా పరిశీలిస్తూ వుంటారు.

నర్తకి శివరాం నృత్య ప్రదర్శనాలు

భారత- అమెరికా సాంస్కృతిక సంఘ కార్యక్రమాల విస్తరణ

లాస్‌ఏంజలెస్, నవం 14

ప్రఖ్యాత నర్తకి శివరాం ఇక్కడ స్యూట్రో ఆడిటోరియమ్‌లో జరిగిన భారత-అమెరికా సాంస్కృతిక సంఘ సభ్యుల సమావేశంలో నృత్యప్రదర్శన మిచ్చినది.

దేవదాసీ నృత్యాలలో అందెవేసిన చెయ్యి అని ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ఈ కళాకారిణి భారత అమెరికా సాంస్కృతిక సంఘం నెలవారి సమావేశములో తన నృత్య నైపుణ్యాన్ని ప్రదర్శించింది. ఈ సంఘం అనేక సంవత్సరాలనాడు స్థాపింపబడినప్పటికీ మూడేళ్ళనుంచి మాత్రమే దీని కార్యక్రమాలు ముమ్మరంగా ఒక క్రమపద్ధతిలో కొనసాగుతున్నవి.

ఈ సంఘానికి అధ్యక్షురాలుగా ఎన్నికయిన శ్రీమతి బి. యస్. తైలర్ ఈ సంఘపు వసంతఋతువు సమావేశం సందర్భంలో పత్రికా విలేఖరుల గోష్ఠిలో సంఘ కార్యకలాపాలను వివరించింది.

"నెలవారి కార్యక్రమాలలో అనేకం పిక్నిక్‌ల రూపంలో ఉంటవి. ముఖ్యముగా వేసవి కాలంలో ఈ పిక్నిక్‌లు జాస్తి" అని చెప్పింది శ్రీమతి తైలర్.

ఆమె ఇంకా ఇట్లా చెప్పింది:

"భారత రాయబారి శ్రీ ఎం. సి. చాగ్లా వచ్చేనెల ఇక్కడికివచ్చినప్పుడు మేము ఆయనకోసం ఒక కార్యక్రమం ఏర్పాటు చేయటానికి కృషి చేస్తున్నాము.

"శాన్ ఫ్రాన్సిస్కోలోని భారత కాన్సిల్ జనరల్ లాస్‌ఏంజలెస్ వచ్చినప్పుడు మా సంఘంలో ఆయన ప్రసంగాన్ని ఏర్పాటు చేస్తున్నాము.

"ఇప్పుడు మేము శివరాం నృత్యం అనుమతించాము. ప్రఖ్యాత రచయిత కాంతారావూరావు యిక్కడికి వచ్చినప్పుడు మరొక కార్యక్రమం కూడా ఏర్పాటుచేస్తున్నాము".

దక్షిణ కాలిఫోర్నియానియూ వర్సిటీలలో చదువుకోవటానికి వచ్చే భారతీయ విద్యార్థులను ఆహ్వానించటం ఈ సంఘం ముఖ్యకార్యక్రమాలలో ఒకటిఅని ఆమెచెప్పింది.

"కొత్తగా విద్యార్థులు వచ్చినప్పుడల్లా, వారికి మేము తేనీటి విందులు ఏర్పాటు చేస్తాము. ఆ విందుల్లో వారికున్న సందేహాలను తీర్చటానికి ప్రయత్నిస్తాము.

"ఇక్కడ భారతీయ విద్యార్థులు హెచ్చుమంది ఉండటంవల్ల (ఒక్క కాలిఫోర్నియా యూనివర్సిటీలోనే నూరుమందిఉన్నారు) ఈ సంఘము వారి సహకారంతో పనిచేస్తుంటుంది".

"ఉదాహరణకు ఇటీవల భారతీయ విద్యార్థిసంఘం మహాత్మా గాంధి జయంతి జరిపినప్పుడు ఆ కార్యక్రమంలో మా సంఘంకూడా పాల్గొన్నది".

"ఈ కార్యక్రమం చాలబాగా జరిగింది. 30 నిమిషాల గాంధీజీ విత డాక్యుమెంటరీ చిత్రం తదితర ఇండియా వార్తాచిత్రాలు ఈ కార్యక్రమములో ప్రదర్శించారు".

"సాయంత్రము కార్యక్రమంలో శాన్ ఫ్రాన్సిస్కోలోని భారత కాన్సల్ జనరల్ అమెరికాలో భారత రాయబారి పంపిన సందేశాలు చదివారు.

లేఖాపత్రం

చార్మినార్‌పై కటకటాలు

ఆర్యా!

ఆంధ్రప్రదేశ్ రాజధానికి వచ్చేవారు చూచే చారిత్రక ప్రదేశాలలో, చార్మినార్ ఒకటి. ఆర్కాలాజీ శాఖవారు 20 న. పై టిక్కటుతో చార్మినార్ ఎక్కనిస్తారు. పైకి ఎక్కిచూస్తే దాదాపు హైద్రాబాదు నగర మంతా కనబడుతుంది. కాని చూచేవారు రాజధానికి కొత్తవారు కాబట్టి దృశ్యము చూడటము తప్పు- ఆ కనబడే ప్రదేశాలు యేమో తెలియక- చెప్పే దిక్కులేక చూచికూడా ప్రయోజనము లేకపోయనేయని నిస్పృహ పొందుతున్నారు. కావున టిక్కటు రేటు 25 న. పైలకు పెంచినాసరే, ఒక గైడును చార్మినార్ పైఅంతస్థులో యుంచి చూడవచ్చేవారికి, అక్కడినుండి కనబడే దృశ్యాలను వివరించే ఏర్పాటు చేయటము అవసరము. మరొకటి యేమనగా, చార్మినార్ పైఅంతస్థు ఎక్కితే కొంచెం భయముకూడా కలిగి చాలా జాగ్రత్తగా నిలుచోవలసి వస్తున్నది. యేమాత్రము బెదరి అటు ఇటు జరిగినా ప్రాణాపాయమే కావున ఢిల్లీలో ఖుతుబ్‌మినార్‌పై యేర్పాటు చేసినట్టుగా కటకటాలు (4) అడుగుల ఎత్తు వరకు యేర్పాటు చేసిన యాత్రికుల భయం తొలిగి చూచిన సంతృప్తి కలుగగలదు. ఆర్కాలయాజీ శాఖవారు శ్రద్ధవహిస్తారని ఆశిస్తున్నాను.

ఇట్లు
చౌడవరపు పురుషోత్తం

వ్యవసాయ కూలీల దుస్థితి

ఆర్యా!

మనదేశములో నూటికి 75 మంది గల వ్యవసాయకూలీలయొక్క దుస్థితి ప్రజాప్రభుత్వములు ఏర్పడి ఇప్పటికి 13 సంవత్సరములు అయినప్పటికి ఎప్పటిమాదిరిగానే యున్నది. దేశములో కూలీవారు లేకుండా ఏపని జరుగదు. యజమాని నామమాత్రమే కానీ ప్రతిపని బాధ్యతతో ఇది నేను చెయ్యవలసినపని ఈపని నేను కష్టపడి పనిచేసి యజమానికి అప్పచెప్పాలి అని మండుటెండలో కష్టపడి పని చేసినప్పటికి యజమాని కూలీ ఇవ్వబోవునరికి వారుపడు బాధలు ఇంత అని చెప్పనలవికాదు. ఇకవీరికి ఉండగలందులకు ఇల్లు, కట్టుకొనుటకుబట్ట, వేళకు ఇంత గంజిఅయిన దొరకదు. వీరికిసంవత్సరములో ఆరుమాసములకన్న కూలీ దొరకదు. ఈ ఆరుమాసములలో వీరు తిరగని గ్రామాలంటుఉండవు. ఇకవరికోతల తరుణములో చంటిబిడ్డలను చంకనెత్తుకొని కానరిగ్రామాలకు వెళ్ళి అక్కడ రైతు ఎడ్ల చావడిలో వీరు కాపురముపెట్టుకొని ఆకొద్దిరోజులలో వీరుతమబిడ్డలనుకూడ వదలి కోతలకు మోతలకువెళ్ళి ఆ వచ్చిన కూలీతో కొంతవరకు తమ కుటుంబములను పోషించుకొంటున్నారు. ప్రభుత్వము వారు నిర్ణయించబోవు వ్యవసాయ కూలీల కనీస వేతనాల చట్టమును వెంటనే అమలు జరుపవలసిన బాధ్యత ప్రభుత్వముపై ఉంది. మన రాష్ట్రములో వ్యవసాయ కూలీలకు కూడ ఇండ్లవసతులను ఉచితము ఏర్పాటు చేయవలయుననియు, వ్యవసాయ కూలీల సమస్యలను దృష్టిలో పెట్టుకొని కనీసవేతనాలచట్టమును వెంటనే అమలులోకి తెప్పించి వీరియొక్క భవిష్యత్తును తీర్చి దిద్దవలయునని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమువారికి విజ్ఞప్తి చేస్తుయున్నాను.

ఇట్లు
గొట్టిపాటి ఆనందరావు

దాద్రి నాగర్ హవేలీలు

కొత్తఢిల్లీ, నవంబర్ 14

దాద్రా నాగర్ హవేలీల భారత యూనియన్‌లో కలుపుకొనవలసినదిగా ఆలంకల పంచాయత్ కోరెకును భారత ప్రభుత్వం ప్రస్తుతానికి అంగీకరించ దలువలేదని నేడు లోకసభలో ప్రధాని నెహ్రూ తెలిపారు.

జన్వాడలో బాలలదినోత్సవం

జన్వాడ, నవం 14

ప్రభుత్వ జూనియర్ బేసిక్ పాఠశాల (జన్వాడ) శిశుదినోత్సవ సందర్భములో ఉదయముననే ప్రభాతఫేరి జండావందనము జరిగినది. తదనంతరం బహిరంగ సభలో శ్రీ కేమిమమ్మిదాసు (పు.ఉ.) నేటి బాలురే భావిపౌరులు అను విషయమును, బాలురే దేశముయొక్క నిజమైన సంపదయనువిషయమును విపులముగా తెల్పిరి. శ్రీ షేఖ్ ఫరీద్ (స.ఉ.) శ్రీమతి హాజిరాబేగం (ఉపాధ్యాయిని) వారి అమూల్యమైన అభిప్రాయములు తెల్పిరి. ఈ కార్యక్రమమునకు అవసరములన్ని శ్రీ చిన్న రాంచంద్రరావు (సర్‌పంచ్) శ్రీ పెదరాంచంద్రరావు (ఉపసర్‌పంచ్) తీర్చుటకు మిక్కిలి శ్రద్ధవహించిరి.

సెంట్రల్ రైల్వే

ఉద్యోగప్రకటన నెం. 1/60-61

సెంట్రల్ రైల్వే పైగల రైల్వే స్కూళ్ళలో ఈ దిగువ ఉపాధ్యాయ పదవులకై దరఖాస్తులు కోరబడుచున్నవి.

వర్గం నెం. 1. రు. 120-8-200 ఇ బి 10-300 స్కేలులో సికింద్రాబాద్ డివిజన్‌లోని తెలుగు మీడియం హైస్కూలులో పనిచేయుటకు ముగ్గురు సైన్సు టీచర్లు ఒక మేథమెటిక్స్ టీచరు.

సైన్సు టీచర్ల యోగ్యతలు:-

(ఎ) బి. ఎ./ బి. ఎస్సి. ఫిజిక్స్ (మెయిన్) కెమిస్ట్రి మాథమెటిక్స్ సబ్సిడరీ మరియు బి. టి. లేక సైన్సులో దానితో సమానము

(బి) బి. ఎ./ బి. ఎస్సి. కెమిస్ట్రి (మెయిన్) ఫిజిక్స్, మాథమెటిక్స్ సబ్సిడరీ మరియు బి. టి. లేక సైన్సులో దానికి సమానము.

(సి) బి. ఎ / బి. ఎస్సి. ఫిజిక్స్ లేక కెమిస్ట్రి (మెయిన్) మరియు మాథమెటిక్స్ సబ్సిడరీ మరియు బి. టి. లేక సైన్సులో దానికి సమానము.

మాథమెటిక్స్ టీచర్ యోగ్యతలు:-

(డి) బి. ఎ/ బి. ఎస్సి. మెథమెటిక్స్ (ఫుల్) మరియు బి. టి. లేక దానితో సమానము.

నోట్:- పై పదవులు శాశ్వతమైనవి. అభ్యర్థులకు హైస్కూలు తరగతుల బోధనలో ఐదు సంవత్సరాల అనుభవముండి తెలుగు మరియు ఇంగ్లీషులో హైస్కూలు తరగతులకు బోధింపగలిగి ఉండాలి. పై యోగ్యతలుగల ఎమ్. ఎ; ఎమ్. ఎస్సి. అభ్యర్థులకు ప్రాధాన్యం ఇవ్వబడుతుంది. వ్యాయామ విద్య లేక లైబ్రరీ సైన్సులో డిప్లొమా మరియు హిందీలో మంచి విజ్ఞానము వాంఛనీయము.

వర్గం నెం. 2. రు. 68-4-120 ఇ బి 5-170 (పి ఎస్) స్కేలులో ఈ రైల్వేపై దిగువ స్థలాలలోగల వివిధ ప్రాథమిక పాఠశాలల్లో పని చేయుటకు ఉపాధ్యాయుల తాత్కాలిక ఉద్యోగాలు

వర్గం	ఉద్యోగాలు	బోధన భాష	ప్రతి డివిజన్‌లోగల స్థానాలు
2 (ఎ)	4	మరాటీ	1 స్థానం బొంబాయి 1 ,, షోలాపూర్ 2 ,, సికింద్రాబాద్
2 (బి)	8	తెలుగు	8 స్థానాలు సికింద్రాబాద్
2 (సి)	2	ఉర్దు	2 స్థానాలు సికింద్రాబాద్
2 (డి)	1	హిందీ	1 స్థానం జబల్‌పూర్
2 (ఇ)	7 *	ఇంగ్లీషు	2 స్థానాలు బొంబాయి 2 ,, నాగపూర్ 1 ,, ఝాన్సి 2 ,, సికింద్రాబాద్

మొత్తం-17

* మహిళలు మాత్రమే.

ప్రస్తుతానికి పై పదవులు తాత్కాలికమే కాని ముమ్ముందు శాశ్వతం కావచ్చును.

వర్గములు నెం. 2 (ఎ) నుండి 2 (ఇ) వరకు యోగ్యతలు:-

(ఎ) సీనియర్ కేంబ్రిడ్జి లేక ఎస్. ఎస్. సి. లేక మెట్రిక్యులేషన్ లేక సమానము.

(బి) సెకండరీ ట్రైనింగ్ సర్టిఫికెట్‌ను కలిగి ఉండాలి.

(సి) ఆయా బోధనా భాషలోనే బోధింప గలిగి ఉండాలి.

నోట్:- బోధనా అనుభవముగల ట్రైన్డ్ టీచర్లకు ప్రారంభములోనే అధిక వేతనము ఇవ్వబడగలదు. ఈ సౌకర్యము ఇంగ్లీషు మీడియం స్కూళ్ళకే వర్తింపగలదు.

2. ఆటలలో నిపుణత అదనపు యోగ్యత పరిగణింపబడగలదు.

3. వారు బోధించ వలసిన భాషలో అభ్యర్థికి ప్రావీణ్యము ఉండుటయేకాక హిందీ భాషవచ్చి ఉండటము అదనపు యోగ్యతా గమనింపబడగలదు.

4. బోధనానుభవముగల ఉపాధ్యాయులకు ప్రాధాన్యము ఇవ్వబడుతుంది.

5. రిజర్వేషన్:- షెడ్యూల్డు కులములకై రు. 120-300 స్కేలుగల ఒక స్థానము రిజర్వు చేయబడినది.
షెడ్యూల్డు కులములకై రు. 68-170 స్కేలుగల రెండు స్థానాలు రిజర్వు